


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 14, జనవరి 2023 16 పేజీలు



# ఖమ్మం సభ చరిత్రలో నిలిచిపోతుంది

**18న సభను అశేష జనవాహినితో విజయవంతం చేయాలి**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి కనీసం 3 లక్షల మందిని తరలించాలి**

**ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులతో సమావేశమైన మంత్రులు పువ్వాడ, హరీశ్‌రావు**

ఖమ్మం, ప్రభాతవార్త

ఈ నెల 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) జాతీయ తొలి యావత్ దేశం దృష్టిని ఆకర్షించి, చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించాలని సభ ఇంచార్జ్ మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్‌లు పేర్కొన్నారు. ఖమ్మం నగర మేయర్, డిప్యూటీ మేయర్, సుడా చైర్మన్, డైరెక్టర్‌లు, ఉమ్మడి ఖమ్మం జిల్లాల మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కేఎంసీ కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్స్, మండల రైతు బంధు అధ్యక్షులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ 18న జరగనున్న బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని, 2లో...

## దేశ రాజకీయాల్లో ఖమ్మం బీఆర్ఎస్ సభ కీలకం

**సత్తుపల్లి సన్నాహక సమావేశంలో మంత్రి హరీష్‌రావు**



2లో...



2లో..

# భద్రాద్రిలో కిడ్నాప్.. కలకలం

**బాలుడికి తినుబండారాల ఆశ చూపి..**

**రూ.4లక్షలకు అమ్మేసిన కిలేడి?**

**ఆందోళనలో బాలుడి తల్లిదండ్రులు**

**వారం రోజులఉత్కంఠకు నేడు తెర?**

భద్రాచలం అశోక్‌నగర్ కాలనీకు చెందిన పటాన్‌ఖరీం, ఛాంద్‌బీల కుమారుడు అమిత్ అదృశ్యమైన సంఘటన పట్టణ వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. గత శుక్రవారం స్కూల్ నుండి ఇంటికి వచ్చిన ఎనిమిది సంవత్సరాల వయసు గల అమిత్ యూనిఫాంలోనే సాయంత్రం 3 గంటల సమయంలో ఆడుకొనుటకు బయటకు వెళ్లాడు. రాత్రి సమయం వరకు బాలుడు తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు చుట్టుపక్కల వారిని, బంధువులను ఆరా తీసి ఆచూకీ తెలియకపోవడంతో 7వ తేదీ శనివారం స్థానిక భద్రాచలం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ఫిర్యాదు స్వీకరించిన సీ.ఐ నాగరాజురెడ్డి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి వివిధ కోణాలలో విచారణ చేపట్టినట్లు తెలిసింది. అయితే అమిత్ చదువుకునే పోస్టాఫీసు సెంటర్ నందు గల మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలోని ఒక మహిళ ఇంటికి వెళ్ళినట్లుగా నిఘా నేత్రాల ద్వారా పోలీసులకు సమాచారం సేకరించినట్లు తెలిసింది. శుక్రవారం పోలీసులు ఆ పాఠశాల సమీపంలోని ఓ మహిళపై అనుమానంతో అదుపులోకి తీసుకుని వివిధ కోణాలలో విచారణ చేపట్టినట్లు తెలిసింది. సదరు మహిళ ఆ బాలుడిని గత కొంతకాలంగా మచ్చిక చేసుకుని తినుబండారాల ఆశ చూపుతూ తన ఇంటికి తరుచూ



2లో...

# ఈశాన్యం మీటింగ్‌తో ఇంటికే

**బీఆర్ఎస్ ఇక వీఆర్ఎస్సే తీసుకోవాల్సిందే**

**మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి**

ఖమ్మం, ప్రభాతవార్త

ఖమ్మం రాష్ట్రానికి ఈశాన్యంలో ఉందని, అందువల్ల వాస్తు ప్రకారం సభ పెడుతున్నట్లు ఉన్నారు కానీ ఖమ్మం ఈశాన్యం అనేది స్థానికులకు మాత్రమే వర్తిస్తుందని ఇది బయటి వారికి వర్తించిందని మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి అన్నారు. అందువల్ల ఖమ్మంలో జరగనున్న బీఆర్ఎస్ సభ తర్వాత బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ తప్పదని



2లో...

# దమ్మపేటలో కబ్జా గోల

**రూ.కోటి విలువైన ఆస్తిపై సందిగ్ధం**

**అది ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ స్థలమేనా**

**బిఆర్ఎస్ శ్రేణుల్లోనే గందరగోళం**





# సీఎం పర్యటనపై పోలీస్ అధికారుల సమీక్ష

ఖమ్మం, జనవరి 13, ప్రభాతవార్త ః

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఈ నెల 18న జిల్లా కేంద్రంలో పర్యటిస్తున్న నేపథ్యంలోశుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాధ్, ఖమ్మం పోలీసు కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ పోలీస్ అధికారులతో కలసి రూట్ మ్యాప్, పోలీస్ బందోబస్తు ఏర్పాట్ల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగ ట్రాఫిక్ సమస్య, పార్కింగ్ అంతరాయం కాకుండా పోలీస్ అధికారులకు దిశానిర్ధేశం చేశారు.

# భద్రాద్రిలో కిడ్నాప్ కలకలం

(మొదటి పేజీ తరువాయి..)

వచ్చే విధంగా అలవాటు చేసినట్లు తెలిసింది. అదును చూసి బాలుడిని కొనుగోలు చేయడానికి వ్యక్తి దొరికిన వెంటనే కిడ్నాప్ చేసి కాకినాడ జిల్లా కాకినాడ పట్టణానికి చెందిన ఒక వ్యక్తికి సుమారు రూ.4లక్షలకు విక్రయించినట్లుగా తెలుస్తోంది. కాగా బాలుడి కిడ్నాప్ కేసును ఇప్పటికే ఛేదించిన పోలీసులు నిందితురాలిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

**-ఆందోళనలో బాలుడి తల్లిదండ్రులు**

కిడ్నాప్‌కు గురైన అమిత్ తల్లిదండ్రులు చిరువ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన పటాన్‌ఖరీ, ఛాంద్‌బీలకు కుమారుడి ఆచూకీ తెలియక గత వారం రోజుల నుండి కన్నీరు మున్నీరు అయ్యి రోధిస్తుంటే చుట్టుపక్కల బంధువులు, వారి వ్యధను చూసి చలించిపోతున్నారు. ఇటువంటి పుత్రశోకం ఎవ్వరికి రాకూడదని, దీనికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి కూడా తన కుమారుడు పరిస్థితిపై పూర్తి సమాచారం తెలియకపోవడంతో అమిత్ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. బాలుడు మిస్సింగ్ కేసు నమోదు చేసి తక్షణమే తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన పోలీసు యంత్రాంగానికి ఇటీవల జరుగుతున్న అధ్యయనోత్సవాలలో భాగంగా బిజీగా ఉండడం, దేవస్థానంలో బూజు పట్టిన లడ్డూ ప్రసాదాల వివాదాల వలన, గురువారం కొత్తగూడెంలో జరిగిన ముఖ్యమంత్రి పర్యటన వలన పూర్తిస్థాయిలో ఈ కేసు పై దృష్టి కేంద్రీకరించలేకపోవడం వలన అమిత్ తల్లిదండ్రులు మరింత ఆందోళన చెందుతున్నారు. స్థానిక ఘటనపై ఏఎస్పీ రోహిత్‌రాజ్ ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి పోలీసు బృందాలతో తనిఖీలు నిర్వహించి బాలుడి ఆచూకీని కనిపెట్టడానికి సర్వశక్తుల ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

**-వారం రోజుల ఉత్కంఠకు నేడు తెర పడనుందా ..?**

గత శుక్రవారం నుండి తీవ్ర ఆందోళన మధ్యన బాలుడి అదృశ్యం సంఘటనకు నేడు తెరపడనున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. ముక్కుపచ్చలారని 8 సంవత్సరాల అమిత్‌ను మాయమాటలు చెప్పి తినుబండారాల ఆశ చూసి మచ్చిక చేసుకుని భద్రాచలంకు చెందిన ఒక కిలాడీ లేడీ పోలీసు కష్టడీలో ఉన్నట్లు సమాచారం. ఆ కిలాడీ లేడీ ఇచ్చిన సమాచారం మేరకు బాలుడు కాకినాడ సమీపంలో ఉన్నట్లుగా తెలియవచ్చింది. ఇప్పటికే పోలీసులు బాలుడి ఆచూకీ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లాలోని కాకినాడ పట్టణ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. కిలాడీ లేడీ బాలుడిని రూ.4లక్షలకు అమ్మినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈమెపై గతంలో కూడా స్థానికుల నుండి అనేక ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాక పోలీసులు నిందితురాలి ఇంటిలో పరిశీలించినప్పుడు కొన్ని అసాంఘిక కార్యక్రమాలకు కాల్పడుతున్నట్లు సంఘటనలు కనిపించాయని స్థానికులు ఆరోపిస్తున్నాయి. ఏది ఏమైనా వారం రోజుల నుండి పుత్రశోకంతో అల్లాడిపోతున్న తల్లిదండ్రులకు నేడు తన కుమారుడి ఆచూకీ లభించి ఉత్కంఠతకు తెర పడాలని స్థానికులు కోరుకుంటున్నారు. ఇకపై భద్రాచలంలో ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఖమ్మం సభ చరిత్రలో నిలిచిపోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఎక్కడా తొగ్గొదని స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు పొరుగునే ఉన్న సూర్యాపేట, మహబూబాబాద్,వరంగల్ జిల్లాలోని పది నియోజకవర్గాలు కలిపి మొత్తంగా 20 నియోజకవర్గాల నుంచి ఐదు లక్షల మందితో సభకు తరలించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండే సింహ భాగంగా 3 లక్షల మంది జన సమీకరణ చేయాలని అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావం తరువాత తొలిసారి జరిగే సభ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో జరగడం మన అదృష్టంగా భావిస్తున్నామని, అందుకు తగ్గట్టు ఖమ్మం బహిరంగ సభకు జన సమీకరణ చేసి సభను సక్సెస్ చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై మంత్రులు పలు సూచనలు చేశారు. ప్రజాప్రతినిధులు వ్యూహాత్మకంతో జన సమీకరణకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులు సీరియస్‌గా తీసుకోవాలని, సభ సక్సెస్ చేసే కీలక బాధ్యతలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజవకర్గాల నుంచి నిర్ధేశించిన జన సమీకరణ కంటే అధికంగా తీసుకువచ్చేందుకు ప్రణాళికలు చేయాలని, రూట్ మ్యాప్, పార్కింగ్, ఎన్ని వాహనాలు అవసరం లాంటి అంశాలను గుర్తించి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్ని వాహనాలు కావాలి, ఎక్కడి నుండి సేకరించుకోవాలి, అందుబాటులో ఉన్న వాహనాలు ఎన్ని లాంటి వాటిపై దృష్టి పెట్టాలన్నారు. 100 ఎకరాల స్థలంలో చరిత్రలో నిలిచిపోయేలా ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లాలో నిర్వహించనున్న సభను సక్సెస్ చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఖమ్మం సభ ద్వారా దేశ రైతాంగం, ప్రజలు, రాజకీయ వర్గాలకు బీఆర్ఎస్ ఎజెడాపై పూర్తి స్పష్టత ఇవ్వనుందని, సభకు ముగ్గురు ముఖ్యమంత్రులు హాజరుకానున్నారని గుర్తు చేశారు. ఈ సభతో జాతీయ స్థాయి చర్చ, జాతీయ స్థాయి నేతలను ఆహ్వానిస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ సభను పార్టీ అధినాయకుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని అన్నారు. జాతీయ రాజకీయాల్లో ఆరంగ్రేటం తర్వాత తొలి సభ కావడంతో భారీగా సభను నిర్వహించాలని, ఇది మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి,రాష్ట్ర రైతుబంధు అధ్యక్షులు పల్లా రాజేశ్వరరెడ్డి, పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్ధ సారధిరెడ్డి, శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ నాయక్, సండ్ర వెంకట వీరయ్య, రాములు నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు తాతా మధు, కౌశిక్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, రైతుబంధు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, నాయకులు ఆర్జేసీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాల్లో ఖమ్మం బీఆర్ఎస్ సభ కీలకం

**- సత్తుపల్లి నియోజకవర్గం నుంచి 50 వేల మంది తరలిరావాలి**

**- మాజీ మంత్రి తుమ్మల జిల్లాలో ఉండి సభ విజయవంతంకు కృషిచేయాలి**

**- నియోజకవర్గ సన్నాహక సమావేశంలో మంత్రి హరీష్‌రావు**

**సత్తుపల్లి, జనవరి 13, ప్రభాతవార్త**

ఈనెల 18వ తేదీన జిల్లా కేంద్రమైన ఖమ్మంలో జరగనున్న భారత రాష్ట్ర సమితి బహిరంగ సభ దేశ రాజకీయాల్లో దశ, దిశ, నిర్దేశం కానుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సత్తుపల్లి సమీపంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు మామిడితోటలో సత్తుపల్లి, వేంసూరు మండలాల స్థాయి కార్యకర్తల, ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం శుక్రవారం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షత వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నాడు తెలంగాణ రాష్ట్రం కోసం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన సభ ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు దోహదపడిందని నేడు ఖమ్మంలో ఏర్పాటు చేయతలపెట్టిన బీఆర్ఎస్ సభ దేశ రాజకీయాలకు నాంది కాబోతుందని మంత్రి హరీష్‌రావు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయనటువంటి పథకాలు సాగు, త్రాగునీరు, ఉచిత కరెంట్, రైతుబంధు సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాల వారు మన పథకాలు కాపీ కొడుతున్నారని పక్క రాష్ట్రమైన కర్ణాటకలోని ఓ బిజేపి ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్రంలో అమలుచేస్తున్నటు వంటి పథకాలు మన రాష్ట్రంలో అమలు చేయాలని లేనిపక్షంలో మా నియోజకవర్గాన్ని తెలంగాణలో కలపాలని అంటున్నారని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. ఖమ్మం జిల్లాలో జరిగే ఈ మహాసభలో జిల్లాలో 40 సంవత్సరాల పాటు రాజకీయంలో ప్రముఖ పాత్రపోషించిన ప్రముఖ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లాలో ఉండి సభ విజయవంతానికి దిశ నిర్దేశం ఇవ్వాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి తుమ్మలను కోరారు. సత్తుపల్లి నియోజక వర్గం నుంచి ఈ బహిరంగ సభకు 50 వేల మంది మించి రావాలని, ప్రతి ఒక్కరూ కూడాను ప్రజాప్రతినిధులైన ప్రతి ఒక్కరు ప్రజలతో కలిసి రావాలని ఈ సందర్భంగా కార్యకర్తలను, నాయకులను కోరారు. ఖమ్మం బహిరంగ సభకు ఈ ప్రాంతం నుండి సిపిఐ, సిపిఎం పార్టీలకు చెందిన వారిని కూడా తీసుకుని రావాలని మంత్రి హరీష్‌రావు కోరారు. బహిరంగ సభకు మరియు సంక్రాంతి పండుగ కూడాను సమీపంలో ఉన్న దృష్ట్యా, కోడిపందాలని, క్రికె ట్ పోటీలు, వివిధ రకాలనాట్లు వేసే సీజన్ దృష్ట్యా సభకు ఏ విధమైన ఆట ంకం కలగకుండా మీ పనులన్నీ చూసుకునే సభను జయప్రదం చేయాలని కోరారు. 50 వేలకు మించి జనాభాను తీసుకొచ్చి మీఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఈ పరీక్షల్లో పాసయ్యేలా మీరందరూ సహకరించాలని కోరారు.

**ముఖ్యమంత్రి కేసీఆర్‌ను దేశ నేతలతో పోల్చిన ఎంపి బండి...**

హెటిరో డ్రగ్స్ అధినేతగా తాను వివిధ దేశాలు నేతలైన బిల్‌క్లింటన్, ఒబా మాతో పాటు పలు అగ్రదేశాలకు చెందిన దేశ నేతలతో మాట్లాడానని, అట్టి నేతలతో సీఎం కేసీఆర్‌ను రాజ్యసభ సభ్యులు, హెటిరో డ్రగ్స్ అధినేత బం డి పార్ధసారథిరెడ్డి పోల్చారు. సన్నాహక సమావేశంలో హాజరైన ఆయన ఈ సందర్భంగా అన్నారు. తాను ముఖ్యమంత్రి కేసీఆర్‌తో 25 సంవత్సరాల నుండి స్నేహభావంతో సంబంధం ఉందని తాను సేవాభావంతో పనిచే స్తు న్న విషయాన్ని గుర్తించి తనకు రాజ్యసభ స్థానం కల్పించారని, తనపై నమ్మ కంతో ఉంచిన ఈ గౌరవాన్ని పెంచే విధంగా ఈ సత్తుపల్లి ప్రాంతంలో మరి ంత సేవలందించి సత్తుపల్లి ప్రాంత ప్రజలకు గౌరవం లభిం చేలా కృషి చేస్తా నని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి తుమ్మల నాగే శ్వరరావు, ఎంపి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, నర్సంపేట ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, ఎమ్మె ల్సీ పల్లా రాజే శ్వర్‌రెడ్డి, జిల్లా రైతు కమిటి అధ్యక్షులు నల్లమల వెంకటే శ్వర రావు, డిసి ఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చై ర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసం పూ డి మ హేష్, ఎంపిపి దొడ్డా హైమావతి శంకరరావు, ఆత్మ చైర్మన్ హరిక్ర ష్ణా ెండ్డి, కొత్తూ రు సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, సొసైటీ చైర్మన్లు చల్ల గుళ్ళ కృష్ణయ్య, చిలుకుర్తి కృష్ణమూర్తి, తుమ్మూరు శ్రీరామ్ ప్రసాద్, బీఆర్ ఎస్ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకమరాజు, బీఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, వేంసూరు ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, వేంసూరు ఎస్‌సీ సెల్ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# ఈశాన్యం మీటింగ్‌తో ఇంటికే

(మొదటి పేజీ తరువాయి..)

ఆమె ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ బంగారు తెలంగాణ చేస్తానన్న కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పిందని, దాని నుంచి ప్రజల మనస్సులను మరల్చేందుకు బీఆర్ఎస్ పేరుతో కేసీఆర్ కొత్త డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. సంవత్సరం కాలం క్రితం వరకు బీజేపీతో చెట్టా పట్టాలు వేసుకొని కేంద్రం చేసిన అన్నింటిని సమర్ధించిన కేసీఆర్ ఇప్పుడు బీజేపీతో యుద్ధం అంటూ కొత్త నాటకం ఆడుతున్నారని రేణుకాచౌదరి విమర్శలు గుప్పించారు. నీళ్లు, నిధులు, నియామకాలు అన్న కేసీఆర్ ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పే స్థితిలో లేరని అందుకు జాతీయ పార్టీ అంటున్నారని, ఇప్పటికే కేసీఆర్ వైఖరిపై దేశంలో అనేక రాష్ట్రాల నాయకులు అర్ధం చేసుకున్నారని, అందువల్ల బీఆర్ఎస్‌కు ఎక్కడ ఆదరణ లేదని దెప్పి పొడిచారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు ఒకటేనని గ్రహించాలన్నారు. ఆ రెండు పార్టీల ఉద్ధేశ్యం కాంగ్రెస్‌ను బలహీన పరచడమేనని పేర్కొన్నారు.

# కళలను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను ప్రోత్సహించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 13 - ప్రభాతవార్త:**

అంతరించిపోతున్న కళలను, కళలనే నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. శుక్రవారం కొత్తగూడెం క్లబ్‌లో శ్రీ వినాయక నాట్యమండలి సురభి నాటికలను జ్యోతిప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. అంతరించిపోతున్న ఈ రోజుల్లో కళలను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులను అభినందనలు తెలిపారు. నేడు ఆధునిక సాంకేతిక అభివృద్ధి చెందిందని, కానీ ఆ నాటి రోజుల్లో ప్రజలు నాటికలు చూసి ఆనందించేవారని అన్నారు. 136 సంవత్సరాల చరిత్ర సురభి కళాకారులందని చెప్పారు. సాంకేతిక లేని ఆ రోజుల్లో కళల ద్వారా ప్రజల చైతన్యవంతులుగా చేసింది కళాకారులేనని, ఎంత సాంకేతికత అభివృద్ధి చెందినా కళలనే నమ్ముకొని జీవిస్తున్న కళాకారులకు ప్రోత్సాహాన్ని ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్వో శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో గన్యా తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాయాబజార్ నాటికను వీక్షించారు.

# దమ్మపేటలో కబ్జా గోల

**దమ్మపేట/దమ్మపేటరూరల్ : ప్రభాతవార్త**

దమ్మపేట నడిబొడ్డున అత్యంత ఖరీదైన స్థల విషయంలో వివాదం మొదలయింది. ప్రస్తుతం బిఆర్ఎస్‌లోనే కొనసాగుతున్న ఒక కార్యకర్త దీన్ని ఆక్రమించుకున్నారని, నిజానికి ఈ 200 చదరపు గజాల జాగా ఆర్‌అండ్‌బి అతిథిగృహానికి చెందినదంటూ, ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం రాత్రి ఇందులో మట్టినింపి కబ్జాకి ప్రయత్నిస్తున్నారంటూ దూమారం రేగింది. దీని విలువ గరిష్ఠంగా రూ.కోటి ఉంటుందని అంచనా. దమ్మపేట-మందలపల్లి ప్రధాన రహదారిపై ఈ స్థలం ఉంటుంది. అధికార పార్టీలోనే వ్యవహారం ముదిరిపాకాన పడింది. ఖరీదైన ఏరియా కావడంతో శుక్రవారం ఉదయమంతా పట్టణంలో ఇదే చర్చ. విషయం ఆర్‌అండ్‌బి ఉన్నతాధికారుల దాకా చేరింది. డిఈఈ శ్రీనివాసరావు విచారణ మొదలెట్టారు. ఎలాగైనా ఈ దురాక్రమణ నుంచి విముక్తి కలిగించాలంటూ పెద్దఎత్తున ఫిర్యాదులు కూడా చేశారు కొందరు అజ్ఞాతవ్యక్తులు. కాగా..,ఎవరైతే ఆక్రమించుకున్నారని నిందలు పడుతున్నారో..,వారి వాదనలు వేరుగా ఉన్నాయి. ఒక ముస్లిం మైనారిటీ కుటుంబానికి 1970లో ఇక్కడ 2ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఎసైన్ చేశారని, కక్కిరాల ధర్మలింగం సర్పంచ్‌గా ఉన్న సమయంలో, ఆయన అబ్యర్ధన మేరకు ఇందులో బస్‌స్టాండ్ నిర్మాణం కోసం కొంత స్థలాన్ని ఆ నిరుపేద కుటుంబం ఉదారతతో, విరాళంగా ఇవ్వడం జరిగిందని అంటున్నారు. ఈక్రమంలో ఆర్‌అండ్‌బి అతిథిగృహానికి సంబంధించి కూడా స్థలం ప్రత్యేకంగా ఉన్నప్పటికీ, ఏదైతే ఇప్పుడు మట్టితోలిన 200 గజాల ప్రదేశమున్నదో, అదిమాత్రం ఆర్‌అండ్‌బి వారిది కాదని గతంలోనే ప్రత్యేక సర్వేద్వారా ధృవీకరించబడిందని, ఆ మైనారిటీ కుటుంబ వారసులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఈమధ్యన దమ్మపేట గ్రామ పంచాయతీవారు కూడా ఇందులో కొన్ని ప్రజాహిత కార్యకలాపాల కోసం ప్రయత్నించిన సందర్భంలో కూడా వివాదం చెలరేగింది. చదరపు గజం ఒక్కడ గరిష్ఠంగా రూ.40వేల పైమాటే కావడంతో, పంతాలూ పట్టింపులు పెరిగిపోతున్నాయి. చివరికి ఈ సమస్య ఏ తీరానికి చేరుతుందో చూడాలి.

# ఎరువుల వ్యాపారి ఒత్తిడి తట్టుకోలేక రైతు ఆత్మహత్య

**- పురుగుమందు తాగిన రైతు- చికిత్స పొందుతూ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి**



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని తొమ్మిదోమైల్ తండా గ్రామానికి చెందిన రైతు భూక్య హరిలాల్ పంటల సాగు కోసం స్థానిక ఓ ఫెర్టిలైజర్ షాపులో విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు తీసుకొని అధిక వడ్డీలు వేసి అవమానించడంతో పురుగుల మందు తాగిన సంఘటన గురువారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. టేకులపల్లి మండలంలోని తొమ్మిదోమైలు తండా గ్రామానికి చెందిన భూక్య హరిలాల్ హామాలి పని చేస్తూ తనకున్న రెండున్నర ఎకరాల భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడూ, రెండున్న ఎకరాల్లో మిర్చి, పత్తి పంట వేశాడు. హరిలాల్ తన గ్రామంలోని మీ రైతు మిత్ర ట్రేడర్స్ షాపులో విత్తనాలు పురుగుల మందులు, ఎరువులను అరువుకు తీసుకున్నాడు. ఈ మధ్య పంట చేతికి రాగానే మీ రైతు మిత్ర ట్రేడర్స్ షాప్ బానోత్ భద్రు రైతు కళ్లం వద్దకు వెళ్లి తనకు అమ్మాలని ఒత్తిడి తెచ్చాడు. దీంతో షాపు యజమానికే మిర్చి పంటని అమ్మాడు. ఈ క్రమంలో షాపు యజమాని తీసుకున్న అప్పు మొత్తం 85వేలు అయిందని చేపడంతో రైతు హరిలాల్ తప్పు లెక్క రాశారని రసీదులు కూడా రాయలేదని, అంత కాలేదని నిలదీశాడు. అనంతరం షాపు యజమాని భార్య అక్క చెల్లెళ్లు వెళ్లి హారిలాల్‌నం దుర్బాషలాడి దాడికి పాల్పడ్డారం. మనస్థాపానికి గురైన రైతు హరిలాల్ కలుపు మందు తాడి ఆత్మహాత్యకు పాల్పడ్డాడు. కొత్తగూడెం ప్రైవేటు హాస్పిట్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడు. టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసిన న్యాయం చేయాలని కోరారు.

# కేవోసి ఓబిలో డీజిల్ ఆపరేటర్ మృతి





**టేకులపల్లి,ప్రభాతవార్త:** మండలంలోని కోయగూడెం ఉపరితల గనిలో ఎస్వీఈసీ కంపనీ ఓబి డిజిల్ ఆపరేటర్ నక్క శ్రావణ్‌కుమార్ (22) మృతి చెందినట్లు కోయగూడెం ఓసి పివో ప్రహ్లాద్ తెలిపారు. పీవో తెలిపిన వివరాలు ప్రకారం కోయగూడెం ఓసిలో మట్టి పనులు నడుస్తున్న క్రమంలో మట్టి తీసే మీషన్ షావల్ ఆపరేటర్ అర్జున్ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో డీజిల్ టాంకర్ డీజిల్ పోసి వెళ్తున్న సమయంలో షావల్ ఆపరేటర్ అజాగ్రత్తగా ఉండి వెనిక్కి రావడంతో డీజిల్ వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో డీజిల్ ట్యాంకర్ ఆపరేటర్‌కి తీవ్రగాయాలు అయ్యాయి. ఖమ్మం వైద్యాశాలకు తరలించడం జరిగింది. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు నక్క శ్రావణ్ కుమార్ పాల్వంచ మండలం నాగారం గ్రామంకు చెందిన వాడని తెలిపారు.

**మృతుని కుటుంబానికి యాభైలక్షలు ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలి..**

కోయగూడెం ఓసిలో చనిపోయిన కార్మికుని కుటుంబానికి లక్షల ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని, మృతుని కుటుంబంలో ఒకరికి ఉపాధి, ప్రభుత్వ బెనిఫిట్‌లు కల్పించాలని సీపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి మండల కార్యదర్శి , భారత కార్మిక సంఘాల సమైక్య ఇఫ్టూ రాయండ్ల కొటిలింగంలు డిమాండ్ చేశారు. లేనిచో ఇఫ్టూ ,న్యూడెమోక్రసి ఆధ్వర్యంలో ఆందోళన పూనుకోవాల్సి వస్తుందనానరు.

**ఓసి ప్రమాద బాదితుడికి కోటి ఎక్స్ గ్రేసియా చెల్లించాలి**

కోయగూడెం ఎస్వీ ఈసీ ఓబి ప్రమాద బాదితుడికి కోటి రూపాయల ఎక్స్ గ్రేసియి చెల్లించి కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. ప్రసాద్ డిమాండ్ చేశారు.

# క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులను అందజేసిన గుగులోత్ రమేష్



**కామేపల్లి, ప్రభాతవార్త:** కామేపల్లి మండలం నెమలిపురితండాలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం సందర్భంగా క్రీడాకారులకు గుగులోత్ రమేష్ శుక్రవారం స్పోర్ట్స్ టీ షర్ట్స్‌ను అందజేశారు.స్పోర్ట్స్ టీ షర్ట్స్‌ను గురువు ధరావత్ హరిదాస్ చేతుల మీదుగా తీసుకోవడం చాలా సంతోషకరమైన విషయమని క్రీడాకారులు అన్నారు.టీషర్ట్స్‌ను అందజేసిన రమేష్‌కు యువకులు కృతజ్ఞతలు తెలిపారు.కాగా యువజనులు,క్రీడాకారులు క్రీడా రంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా రమేష్ పిలుపు నిచ్చారు.క్రీడలు శారీరక,మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతా యన్నారు. ఐక్యమత్యాన్ని కూడా పెంపొందిస్తా యన్నారు.విద్యతోపాటు క్రీడల పట్ల మరింతగా మక్కువను పెంచుకుని ముందుకు సాగాలని కోరారు.

# ముంపు ప్రాంత ఉపాధ్యాయుల జీతాల సమస్యను సత్వరమే పరిష్కరించాలి

**కామేపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:** ముంపు ప్రాంత ఉపాధ్యాయుల జీతాల సమస్యను సత్వరమే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ వీరునాయక్ కోరారు.డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ శాఖ హైదరాబాద్ వారికి వీరునాయక్ ఆధ్వర్యంలో ముంపు ప్రాంత ఉపాధ్యాయులు జీతాల సమస్యను శుక్రవారం వివరించారు.ఈ నెల జీతం తక్కువ డిడక్షన్ ఉన్న వారికి మినహాయించి మిగతా అమౌంట్ ఖాతాల్లో జమ చేస్తారు.ఎక్కువ రికవరీ ఉన్నవారికి వచ్చే నెల నుండి వారి జీతం ఇచ్చే విధంగా వచ్చే నెల నుంచి వారికి 10వాయిదా పద్దతిలో వారి జీతాలు రికవరీ చేసుకునే, అదే విధంగా రికవరీ చేసే అమౌంట్ తప్పులు తడకగా ఉన్నందున వాటిని కూడా వారి డీడీవోల ద్వారా సరైన సమాచారం తీసుకొని వారి యొక్క రికవరీ చేస్తామని చెప్పి డైరెక్టర్ హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

పే అండ్ అకౌంట్స్ సంచాలకులు ఇస్లావత్ హన్మంతునాయక్‌ని కూడా కలిసి ఉపాధ్యా సమస్యలను తెలియజేయడం జరిగిందని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ



కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్యా మంగ్యానాయక్, సింగరేణి మండల అధ్యక్షులు అజ్మీర వీరునాయక్, రాష్ట్ర కార్యదర్శి కిషన్‌రాథోడ్, రమేష్, అదే విధంగా మంగీలాల్, సుమన్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# నేటి నుంచి సహస్ర హనుమాన్ చాలీసా

## నిత్యం సుందరాకాండ పారాయణం



**కామేపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కామేపల్లిలోని చారిత్రాత్మక శివాలయం ముస్తాబైంది.శనివారం నుండి ఈ నెల 24వ,తేదీ వరకు సహస్ర హనుమాన్ చాలీసా (1008) అవధూతేంద్ర భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తుండటంతో ఆలయాన్ని అన్ని రంగాల్లో ముస్తాబు చేశారు.ప్రతి రోజు ఉదయం సుందరకాండ పారాయణం, సాయంత్రం హనుమాన్ చాలీసా పారాయణం, భగవత్ ప్రవచనం, హనుమత్ వైభవం, ప్రవచనం నిర్వహించడం జరుగుతుందని భక్తమండలి కన్వీనర్ గొట్టుపర్తి శివాజి శుక్రవారం తెలిపారు.కాళీ గార్డెన్స్ నంబూరు ప్రవచకులు రామానుజదాసుచే ప్రవచన కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈ నెల 22,23వ తేదీల్లో సుందరకాండ హావనం (యజ్ఞం) కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు.భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కులతప్పు కింద రూ.3లక్షలు డిమాండ్ చేసిన కులపెద్దలు

**-నిరాకరించడంతో కుటుంబంపై దాడి, సాంఘీక బహిష్కరణ**

**-పోలీసులను ఆశ్రయించినా**

**న్యాయం జరగలేదని బాధిత కుటుంబం ఆవేదన**



**ములకలపల్లి, జనవరి 13 ప్రభాతవార్త :** ఆధునిక యుగంలోనూ ఆదివాసీలు అంటకాగే పరిస్థితి ఏర్పడింది. టెక్నాలజీ పెరిగినా గ్రామాల్లో మాత్రం పాతకాలపు ఆచారాలతో ప్రజలను, ఆదివాసీలను కులపెద్దలు పీడించుకుని తింటున్నారనే వాదనలూ లేకపోలేదు. తాజాగా కులపెద్దల చేతిలో ఓ కుటుంబం కులతప్పుకు గురై అడిగిన డబ్బులు చెల్లించలేక సాంఘీక బహిష్కరణకు గురైన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం రాచన్నగూడెం పంచాయతీలోని రాచన్నపేటలో శుక్రవారం వెలుగుచూసింది. దీనికి సంబంధించి బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...రాచన్నపేటకు చెందిన పెనుబల్లి శ్రీను కుటుంబాన్ని కులపెద్దలు ఆ కుటుంబంలో జరిగిన వివాహం తర్వాత విడిపోయి మళ్లీ కలిసిన తరుణంలో కులతప్పు వేసి రూ.3లక్షలు కుటుంబ పెద్ద చెల్లించాలని కులపెద్దలు నిర్ణయించారు. దీనికి శ్రీను తన కుటుంబ సభ్యులతో కలిసి వేడుకున్నప్పటికీ కులపెద్దలు నిరాకరించడంతో నేను ఆ డబ్బులు కట్టలేనని చెప్పడంతో సాంఘీక బహిష్కరణ విధించారని కుటుంబసభ్యులతో కలిసి వాపోయాడు.

ఈ విషయాన్ని ములకలపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు సైతం పట్టించుకోకపోవడంతో తనకు న్యాయం చేయాలని బాధిత కుటుంబసభ్యులతో కలిసి రోడ్డెక్కాడు. ఈ సంఘటనకు సంబంధించి వీడియోలు సైతం బాధితుడు సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో ఆ నోటా...ఈనోటా పడి విషయం కాస్తా బహిర్గతమైంది. ఇదిలా ఉండగా ములకలపల్లి ఎస్సై సురేష్‌ను వివరణ కోరగా పండుగ తర్వాత కేసుకు సంబంధించి విచారణ చేస్తామని బాధిత కుటుంబానికి చెప్పామని వివరణ ఇచ్చారు.




## బాలికలకు సైకిల్లు పంపిణీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాళ్లూరి జయశేఖర్ ఆర్థిక సహాయంతో ఇంటి నుండి పాఠశాలకు 3కీమీ దూరం నడిచి వెళ్లే బాలికలకు సైకిళ్ల పంపిణీ చేసారు. ఇరవెండి గ్రామంలో ఆరుగురు బాలికలు లక్ష్మీప్రసన్న, రమ్యశ్రీ, నిహారికకు పాఠశాలకు ఇబ్బంది పడి నడిచివచ్చే వారిని గమనించిన వంశీకృష్ణ అభ్యర్థన మేరకు తానా ఫౌండేషన్ స్పందించింది. తానా ఫౌండేషన్ చైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ ట్రస్ట్ రవి సామినేని జయశేఖర్‌ల కృషితో అనేక గ్రామాలకు 500 మంది బాలికలకు ఇప్పటికే సైకిల్స్ అందజేశారు. తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జయశేఖర్ ఆర్థిక సహాయంతో స్థానిక సర్పంచ్ కొర్సాలక్ష్మి, తాళ్లూరి ట్రస్ట్ చైర్మన్ పంచాక్షరయ్యా, ఐటీసీ చీఫ్ అడ్మిన్ మేనేజర్ చెంగలరావు, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీకృష్ణ, తహాశీల్దార్ కార్యాలయం యూడీసీ కీర్తి చేతుల మీదుగా బాలికలకు సైకిళ్లు పంపిణీ చేశారు.

## జూదాలు వద్దు .. క్రీడలు ముద్దు ..

### -సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంద

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సంక్రాంతి పర్వదినం సందర్భంగా జూదాలు వద్దని, క్రీడలు ముద్ద అని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రామచంద్రునిపేట గ్రామం వద్ద సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ .. కొత్త సంవత్సరంలో కుటుంబసభ్యులతో కలిసి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వ్యసనాలకు వదిలి బాధ్యతగా ప్రవర్తించాలని యువకులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంద నాయకులు కల్లూరి శంకర్, డివిజన్ కార్యదర్శి కెచ్చెల కల్పన, డివిజన్ నాయకుడు సాయన్న, రామచంద్రునిపేట వార్డుమెంబర్లు కల్లూరి చంద్రమ్మ, కల్లూరి నర్సమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. విజేతలు అయిన మిడియం నాగమణి చుక్కమ్మ, రేసు పార్వతి, శిరీష, సపకకృష్ణవేణి, కల్లూరి మణీషాలకు బహుమతుల ప్రధానం చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రంగోలిపోటీలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రంగోలి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు విద్యార్థినీ, విద్యార్థులందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. గత రెండు రోజులుగా కళాశాలలో జరుగుతున్న యూత్ ఫెస్టివల్‌లో పాల్గొన్న విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బహుమతుల నిర్వహించారు. విద్యార్థులను ప్రోత్సహించడంలో ఎన్ఎస్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని ప్రోగ్రాం అధికారి ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

భద్రాచలం ప్రభాతవార్త:



దిశా ప్రొటక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి, వారి కార్యవర్గం ఆధ్వర్యంలో భద్రాచలం స్థానిక ఎఎంసీ కాలనీ నందు సంక్రాంతిని పురస్కరించుకుని రంగోలి ముగ్గులు పోటీని నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గులు పోటీకి ముఖ్యఅతిధిగా విచ్చేసిన స్థానిక టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, ట్రెజర్ పడిగ నరసింహారావు, బిఆర్ఎస్ నాయకులు నరాల సత్యనారాయణ, సోమేశ్వర్ గౌడ్ సంయుక్తంగా పోటీలు ప్రారంభించారు. ఈ పోటీలలో సుమారు 150 మందిపైగా మహిళాలు పాల్గొన్నారు. ప్రాచీన సాంప్రదాయాన్ని ఉట్టిపడే విధంగా ముగ్గుల్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొన్న వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుతో పాటు కన్సిలేషన్ బహుమతులు కూడా పాల్గొన్న వారందరికీ కూడా అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో సంఘటితంగా ఉండి ఆపాయాన్ని ఉపాయంతో ఎదుర్కొనాలి అని దేనికి వెనుకడుగు వేయకుండా ధీరవనితలాగా ముందుకు పోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన టీఎన్జీవోస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఉద్యోగస్తులైనప్పటికీ వారు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో జిల్లాలోనే ముందున్నారని తెలియజేశారు. దిశ కార్యవర్గ సభ్యులు కుసుమ, దివ్య, దుర్గ, లక్ష్మి, శ్రీదేవి తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఏవీఎస్‌పీ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చర్ల, దుమ్ముగూడెం మండలాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్,స్థానిక ఉపాధ్యాయుడు ఏ.జే.ప్రభాకర్, సర్పంచ్ కృష్ణవేణి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. క్రీడలు ఉల్లాసాన్ని, ఉత్తేజాన్ని ఇస్తాయని, ఆరోగ్యాన్ని పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడతాయని, క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించుతాయని వారన్నారు. యువకులు క్రీడలతో పాటు విద్యలో కూడా రాణించాలని, తద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఏవీఎస్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు మాట్లాడుతూ .. ఏజెన్సీలోని యువకులు క్రీడల్లో తమ సత్తా చాటుకున్న విధంగానే విద్యలో కూడా రాణించి ఇప్పుడు ఉన్న పోటీ ప్రపంచంలో మంచిగా చదువుకుని ఉద్యోగాలు సంపాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ టోర్నమెంట్‌లోని విజేతలకు మొదటి బహుమతిని స్థానిక ఉపాధ్యాయుడు ఏ.జే.ప్రభాకర్ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టుల ఘాతుకం

### -వ్యాపారి హత్య

చర్ల, ప్రభాతవార్త :



సరిహద్దు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని ఊసూరు ధాన్యం యార్డ్‌లో వ్యాపారి గట్టుపల్లి రాంమూర్తి (35)ని మావోయిస్టుల చేతిలో దారుణహత్యకు గురయ్యాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి .. ఊసూరు బ్లాక్ పరిధిలోని పోలంపల్లి గ్రామానికి రాంమూర్తి గత ఐదు సంవత్సరాలుగా ఊసురులో నివాసం ఏర్పరుచుకొని వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతన్ని గతంలో మావోలు టార్గెట్ చేసినట్లు తెలిసింది. దీంతో అక్కడ కూడా మవోలతో ఇబ్బంది ఉన్నదని గ్రహించి ఇటీవల ఆవుపల్లిలో ఉంటూ వ్యాపారం రీత్యా ఊసురు వచ్చి వెళ్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో నేటి ఉదయం యార్డ్‌లో ఉండగా సాయుధ మావోయిస్టులు అక్కడికి చేరుకుని అతడిని దారణంగా కొడ్డలితో నరికి చంపారు. ఆ సమయంలో యార్డ్ పరిసర ప్రాంతంలో సుమారు 100 మంది ఉన్నట్లు సమాచారం. అంతమంది ఉన్న సమయంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఊసురు పోలీసు స్టేషన్ కూతవేటు దూరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుడికి ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిసింది.

# అంబురాన్ని అంటిన బ్రిలియంట్‌లో సంక్రాంతి సంబరాలు

సారపాక ప్రభాతవార్త:



స్థానిక బ్రిలియంట్ విద్యాసంస్థలలో తెలుగువారికి పెద్ద పండుగ అయిన సంక్రాంతి పండుగను ఎంతో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులు తెలుగువారి సాంప్రదాయ వస్త్రాలతో పాఠశాలకు వచ్చారు. అనంతరం బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎస్ఆర్ స్వర్ణకుమారి దంపతులు భోగిమంటలు వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు హరిదాసు వేషధారణలో వచ్చి అందరిని అలరించారు. అనంతరం జరిగిన బొమ్మల కొలువులో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ సంబరాల్లో భాగంగా ముగ్గులు పోటీల్లో దాదాపు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల హెడ్మిస్సెస్ స్వర్ణకుమారి చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల్ని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎస్ఆర్, హెడ్ మిస్సెస్ స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



### -ప్రగతి విద్యనికేతన్ హైస్కూల్లో

సంక్రాంతి సంబరాలు పాఠశాల కరస్పాండెంట్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, టీచర్స్‌కు ముగ్గుల పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ముగ్గులతో పాటు పతంగులు కూడా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చైతన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు విజయవంతంపై సమీక్షా సమావేశం

**బోనకల్, జనవరి 13, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం మొదటి దశను పూర్తి చేసుకుని రెండో దశను సీఎం కేసీఆర్ ఖమ్మం జిల్లా నుంచి అధికారికంగా ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శ/క్రవారం బోనకల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుమాదవ్ మాట్లాడుతూ.... 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కంటి వెలుగు శిబిరంలో ప్రతి ఒక్కరికీ ఉచితంగా పరీక్షలు చేసే కంటి అద్దాలతో పాటు అవసరమైతే ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని అన్నారు. కంటి వెలుగు శిబిరాలను




ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని ఆయా గ్రామాల్లో నిర్వహించే కంటి వెలుగు శిబిరాల్లో ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండాలని సూచించారు. కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించే ముందు స్దానిక ప్రజలకు ఆశ వర్కర్లు టోకన్లు అందజేస్తారని, ఇచ్చిన తేదీ ప్రకారం శిబిరానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో మండలంలోని ఆయా శాఖల అధికారులు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు డా॥ వి స్రవంతి, ఐకేపి ఏపీఎం యద్దనపూడి పద్మలత, తహాశీల్దార్ సంగు శ్వేతా, ఎంపీవో సుబ్రహ్మణ్య శాస్త్రి, ఎస్సై తేజావత్ కవిత, విద్యుత్ శాఖ ఏఈ ఉమామహేశ్వరం, ఆయుష్, ముఖ్య అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నాయకులతో జడ్పీ చైర్మన్ లింగాల సమావేశం

**బోనకల్, జనవరి 13, ప్రభాతవార్త :**
బోనకల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ లింగాల కమల్‌రాజు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యక్రమలతో ముఖ్య సమావేశం నిర్వహించారు. బోనకల్, బ్రాహ్మణపల్లి గ్రామంలో ఖమ్మంలో 18వ తేదీన జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ భారీ బహిరంగ సభకు బోనకల్ మండలంలో గల



గ్రామాలలో నాయకులు గ్రామస్ధాయి సమావేశాలు ముమ్మరంగా నిర్వహించి ఆయా గ్రామాల అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని సభని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ బానోతు కొండా, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు వేమూరు ప్రసాద్ , పలువురి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు,కూలీలతో కలిసి యాసంగి వరినాట్లు వేసిన వ్యవసాయ అధికారులు

**కామేపల్లి, ప్రభాతవార్త:**
కామేపల్లి గ్రామ పరిధిలో రైతులు యాసంగి పంట వరినాట్లు వేస్తున్న క్రమంలో ఆయా నాట్లు వేసే క్షేత్రాలను ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ.శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి బి.తారాదేవి, లిఫ్ ఇన్ సంస్థ ఆర్ఎం రాధాకృష్ణ, వ్యవసాయ విస్తరణాధికారి బి.జగదీశ్వర్ పరిశీలించి రైతులతో భాస్వరం ఎరువును కరిగించు బ్యాక్టీరియా ద్రావణంలో వరి నారును ముంచి నాట్లు పెట్టే విధానం మీద డెమోన్‌స్ట్రేషన్ చేసి చూపించి రైతులతో నాటు వేయించారు.

– భాస్వరం ఎరువులు కరిగించు బ్యాక్టీరియా ఎరువు వాడకం విధానాలు....

భూమిలో వేయుట 2కిలోల జీవన ఎరువును 200కిలోల పశువుల ఎరువుతో కానీ వాళ్ళ పాముల యువతకాన్ని కలిపి వారం రోజుల పాటు నీడలో ఉంచి పంట వేసుకునే సమయంలో లేదా ఆకరిదుక్కిలో అంటే విత్తిన వెంటనే నీటి తడిచి సమానంగా చల్లుకోవాలని,



నారును ముంచి వాడే పద్దతి... నారుమడి పంటలలో ఈ పద్దతి బాగడా ఉపయోగపడుతుంది.ఒక కిలో జీవన ఎరువు పీఎస్బి పొడిని 10లీటర్ల నీటిలో (1:10నిష్పత్తిలో) బాగా ద్రావణం తయారు చేసుకొని నారును ముఖ్యంగా వేరు భాగాలను ద్రావణాల్లో మునిగేలా 15నుంచి 30నిమిషాల పాటు ఉంచవలెనని, ఈ విధంగా వరి కూరగాయల పంటలలో అన్ని రకాల పంటలలో పద్దతి బాగా ఉపయోగపడుతుంది.

– భాస్వరం ఎరువును కరిగించు బ్యాక్టీరియా వలన ఉపయోగాలు.... పీఎస్‌బి జీవన ఎరువులు భూమిలో వేయడం వలన రసాయన



ఎ రువైననా భాస్వరంకు అయ్యే ఖర్చును 20 నుంచి 30శాతం వరకు తగ్గించవచ్చునని, జీవన ఎరువులోని సూక్ష్మజీవులు వలన విత్తనం త్వరగా మొలకెత్తి ప్రక్క వేళ్ళు ఎక్కువగా వస్తాయని, పీఎస్‌బీ జీవన ఎరువులు వాడడం అదిక దిగులు పొందే అవకాశం ఉన్నదని, జీవన ఎరువులు వాడడం వలన రసాయన ఎరువులకు అయ్యే ఖర్చు తగ్గించవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు అంతోటి అచ్చయ్య, అజ్మీర రాందాస్, భూక్యా బాలు, భూక్యా పద్మ, ప్రముఖ సామాజిక వేత్త, రైతునేస్తం పురస్కార గ్రహీత చిలుముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం ఉక్కు పరిశ్రమ ఇవ్వకుండా బిజెపి నాయకులకు ఓట్లుఅడిగే హక్కులేదు

## మంత్రి సత్యవతి రాథోడ్

**ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్**
విభజన హామిలో ఉన్న బయ్యారం ఉక్కుపరిశ్రమను కేంద్ర ప్రభుత్వం మంజూరు చెయ్యాలని . ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చెయ్యకపోతే ఈ ప్రాంతంలో బిజెపి నాయకులు ఓట్లు అడిగే హక్కులేదని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.గురువారం మహబూబాబాద్‌లో సియం పర్యటను విజయవంతం చేసిన సందర్భంగా శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సియం జిల్లాకు వరాల జల్లు కురి పించాడని ఒక్క మహబూబాబాద్‌మున్సి పాల్టీకే 50కోట్లు డోర్నకల్‌కు25కోట్లు మరిపెడకు25కోట్లు తొర్రూర్‌కు25కోట్లు ఇచ్చారని తెలిపారు.జిల్లాలో అన్నిసౌకర్యాలతో కూడిన రెసిడెన్షియల్



ఇంజనీరింగ్ కళాశాల మంజూరు ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు.జిల్లాలో బాలికల కోసం కేజి టూ పీజి గురుకుల పాఠశాల ప్రారంబించుకో బోతున్నామని చెప్పారు.ఈనెల 18న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు జిల్లానుండి లక్షా20వేలమంది హజరౌతారని ఈ తరలింపుకు సంబందించి 14నఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖమ్మం సభ జన సమీకరణపై ప్రజాప్రతి నిదుల సమావేశంను ఏర్పాటు చేశామని తెలిపారు. సియం కార్యక్రమంను విజయవంతం చేసినందుకు ప్రజలకు ప్రజాత్రినిదులకు కార్యకర్తలకుఅదికారులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జడ్‌పి చైర్మన్ కుమారి అంగోత్ బిందు,బిఆర్ఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి,కురివి జడ్‌పి చైర్మన్ వెంకట్‌రెడ్డి,బయ్యారం పిఎసిఎస్ చైర్మన్ మూలమదూకర్‌రెడ్డి, కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, శ్రీరామ్‌నాయక్‌లు ఉన్నారు.




# యుటీఎప్ రాష్ట్ర మహాసభకు హాజరైన మండల ఉపాధ్యాయులు




**బోనకల్, జనవరి 13, ప్రభాతవార్త :**
ఈ నెల 13,14వ తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న టీఎస్ యుటీఎప్ రాష్ట్ర 5వ మహాసభకు బోనకల్ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోశాధికారి వీ రాంబాబు మాట్లాడుతూ.... ఈ మహాసభలో ప్రభ/త్వ విద్యారంగా పరిరక్షణ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై అవలంబించవల్సిన పోరాటాలను రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫన మండల అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, సౌభాగ్య లక్ష్మీ, పీ పుల్లారావు చంద్రప్రసాద్, కె రమేష్, పి గోపాల్‌రావు, నర్సింహారావు, నారాయణ, జి శ్రీను, వి మురళి, జె కోటయ్య, లెవెన్ స్టన్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరం విజయవంతం



**బోనకల్, జనవరి 13, ప్రభాతవార్త :**
గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరంను సర్పంచ్ సాదినేని చంద్రకళ, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాకాని శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥ పి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గేదెలకు గర్భకోశ వ్యాధులకు నివారణ చర్యలు, మందులు పంపిణీ దూడలకు నట్టల నివారణ చేశారు. పవువైద్య శిభిరానికి వచ్చిన రైతును ఉద్దేశించి డా॥ గేదెలకు, దూడలకు చలికాలం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకాని హన్మంత రావు, సాధినేని మల్లికార్జునరావు, బత్తినేని తిరుపతయ్య, బోయ పాటి వెంకటేశ్వర్లు, నంబూరి వెంకటేశ్వరరావు, గోపాల్‌మిత్ర సూపర్‌వైజర్ మోతుకూరి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది నాగేంద్రకుమార్, చిన్నయ్య, గోపాల్ మిత్రులు వీరయ్య, వాసు, త్రివేణి, ప్రరసాద్‌లు పాల్గొన్నారు.

# గర్భిణులకు సామూహిక సీమంతాలు




**ములకలపల్లి, జనవరి 13 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని పొగళ్లపల్లి పంచాయతీ పరిధిలోని గర్భిణులకు గురువారం వీహెచ్ఎన్‌సీ పోగ్రామ్‌లో భాగంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. తొలుత వీహెచ్ఎన్‌సీ మీటింగ్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు వెంకటనర్సమ్మ, సూపర్‌వైజర్ మాధవి, ఏఎన్ఎం ఈశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.




# దినోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెంటౌన్, ప్రభాతవార్త : తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం (టీపీవీఎస్) ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలుగా అత్యంత ఘనంగా నిర్వహిస్తున్న దినోత్సవం (దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం) ఈ నెల 29వ తారీఖున ఆదివారం కొత్తగూడెం క్లబ్ వేదికగా నిర్వహించబోతున్న సందర్భంగా ఈ కార్యక్రమ పోస్టర్‌ను సోమవారం కొత్తగూడెం శాసనసభ్యులు,మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ .. దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారు అన్ని రంగాలలో ముందుకు వెళ్ళేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ యొక్క ఉద్దేశ్యమని, ఇండ్లకే పరిమితమైన దివ్యాంగులను ఒకచోట చేర్చి వారిలో వివిధ రంగాలలో దివ్యాంగులు తమ ప్రతిభను చాటుతూ అవయవలోపం ఉన్న కృంగిపోకుండా ప్రతి ఒక్కరూ వారికి ఉన్న అవకాశాలను సానపెడితే అన్ని రంగాలలో రాణించచ్చునని, ఇటువంటి కార్యక్రమాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాధావత్ శాంతి, కోట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కో.ఆప్షన్ సభ్యుడు యాకూబ్, సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు సతీష్, గుండపునేని, ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ మేడి ప్రవీణ్‌కుమార్, సున్నం కరుణాకర్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరాలపై ఎస్సై విజయలక్ష్మి దాడి

చండ్రుగొండ, ప్రభాతవార్త :



మండలంలోని తిప్పనపల్లి గ్రామపంచాయతీ మహమ్మద్ నగర్ గ్రామశివారు జమారి తోటలో శుక్రవారం పేకాట ఆడుతున్న సమాచారం మేరకు స్థానిక ఎస్సై విజయలక్ష్మి మెరుపుదాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. రూ.2500ల నగదు, ఒక మోటార్ సైకిల్‌తో పాటు సెల్‌ఫోన్‌ను స్వాధీన పరుచుకున్నారు. పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కోడి పందాలు ఆడితే కఠిన చర్యలు తప్పవు

### -ఎస్సై విజయలక్ష్మి

చండ్రుగొండ, ప్రభాతవార్త :



మండలంలోని కోడిపందాలు ఆడితే కఠిన చర్యలు తప్పవని కోడిపందాలు ఆడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు, పేకాట, గుండాట, మట్కా లాంటి ఆటలు ఆడితే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాంటి వారిని పట్టుకుని కటకటాలలోనికి పంపుతామన్నారు. మండలంలోని ఎవరైనా దూర ప్రాంతాలకు వెళ్ళేవారు తమ విలువైన వస్తువులను ఇండ్లలో జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, అలాంటి ఇంటి పక్కన వారికి చెప్పి వారి ఇండ్లపై దృష్టి పెట్టాలని చెప్పాలన్నారు. అలాగే స్థానిక పోలీసు స్టేషన్‌లో కూడా సమాచారం ఇస్తే ఆ ఏరియాల్లో పోలీసు బందోబస్తు సైతం మరింత ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు నేటి నుండి మూడు రోజుల వరకు మండలంలోని విధిగా పెట్రోలింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా కోడిపందాలు ఆడినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రజలందరూ సంక్రాంతి పండుగ సుఖసంతోషాలతో జరుపుకోవాలని సూచించారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపీపీ శాంతి

చుంచుపల్లి, ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం బాధావత్ తండా ఎస్సై నగర్ గ్రామపంచాయతీలో 15 ఫైనాన్స్ గ్రాండ్ మండల పరిషత్ ఎంపీపీ నిధుల నుండి సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఎంపీపీ బాధావత్ శాంతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, సర్పంచ్ బాధావత్ సుగుణ, వార్డ్‌మెంబర్ పోతోజు శారద, ఆనంద్‌రావు, బాబు ప్రసాద్, బొమ్మిడి శ్రీకాంత్, మర్తండేయ, రామారావు, కృష్ణయ్య, మహబూబ్, కల్లూరి సంపత్, అఫ్జల్, రంజీ, దీపక్, జానకీరామ్, ఐలక్క పాల్గొన్నారు.



## చైనా మాంజాను వాడటం నేరం

### -జిల్లా అటవీశాఖాధికారి రంజిత్‌నాయక్

లక్ష్మీదేవిపల్లి, ప్రభాతవార్త :



సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగురవేసే వాళ్ళు చైనా మాంజాను వాడకూడదని, దాని వల్ల ఎన్నో పక్షులు గాయపడి చనిపోతున్నాయని జిల్లా అటవీ శాఖాధికారి రంజిత్ నాయక్ తెలిపారు. శుక్రవారం జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో కొత్తగూడెం ఎఫ్‌డీవో ఏ.అప్పయ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. మన ఆనందాలు మరొక జాతి పక్షులకు ప్రాణసంకటంగా మారాయని, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో నిషేధిత చైనా మాంజాలు అమ్మినా, నిల్వ చేసినా, రవాణా చేసినా ఐదేండ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తామని అన్నారు. వీటి విక్రయాలు జరగకుండా ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. పతంగులతో పాటు పక్షులను ఎగరనిద్దాం అని అన్నారు. చైనా మాంజాలకు బదులు సాంప్రదాయ కాటన్ దారాలు వాడాలని అన్నారు .అనంతరం కొత్తగూడెం ఎఫ్‌డీవో అప్పయ్యతో కలిసి గ్రీన్‌వారియర్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జే.వీ.ఎస్ చంద్రశేఖర్ రూపొందించిన ప్రచార గోడప్రతులను ఆవిష్కరించారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సై విజయలక్ష్మి

చండ్రుగొండ, ప్రభాతవార్త :



వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం స్థానిక ఎస్సై విజయలక్ష్మి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. వార్త దినపత్రిక మండలంలోని ప్రజలు వివిధ సమస్యలతో వచ్చిన వారి సమస్యను వార్తలు ద్వారా అధికారులు దృష్టికి తీసుకెళ్ళేందుకు ముందంజలో ఉంటుందన్నారు. అలాగే మండలంలోని వివిధ శృంఖల అధికారులు ఉద్యోగ నిర్వహణలో అలసత్వం వహించిన అధికారులపై వార్తలతో ప్రజల ముందు పెట్టి అధికారులచే పని చేస్తున్నార న్నారు. మిగతా పత్రికల కంటే వార్త పత్రిక మండలంలో వార్త కవరేజీలో ముందు ఉందన్నారు. మండల ప్రజలు వార్త దినపత్రికలో వస్తున్న వార్తల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. అలాగే జిల్లాలోని వార్తలు ఎక్కువ కవర్ చేయడంలో వార్త పత్రిక ముందు వరుసలో ఉందన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షలకు ధరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం, ప్రభాతవార్త :



నవోదయ విద్యాలయ సమితి న్యూఢిల్లీ 2023 -24 సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి జవహర్ నవోదయ విద్యాలయ ద్వారా విద్యార్థులు ఎంపిక పరీక్ష 2023కు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ధరఖాస్తు చేయడానికి చివరి తేదీ 31.01.2023 వరకు ఉన్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఎంపిక పరీక్షల కోసం విద్యార్థులు ధరఖాస్తు చేయడానికి మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని డీఈవోను కలెక్టర్ ఆదేశించారు. మన ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించడానికి ఎంతగానో ఉపయోగపడే ఈ పరీక్షకు ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు ధరఖాస్తు చేయు విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి రోజు విద్యార్థులు ధరఖాస్తులపై మండల వారీగా నివేదికలు అందజేయాలని ఆయన విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మాదారంలో ముగ్గుల పోటీలు

ములకలపల్లి, జనవరి 13 ప్రభాతవార్త :



ములకలపల్లి మండలంలోని మాదారంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గురువారం ఈ పోటీలను సంక్రాంతి పండుగ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడదేశి వెంకటేశ్వర్లు, జిల్లా బజరంగ్ దళ్ సంయోజక్ మెరుగు చింటేశ్వర్‌లు పాల్గొనగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముగ్గుల పోటీలు హిందూ సాంప్రదాయానికి ప్రతీకలని, మన సంస్కృతి సాంప్రదాయాలను మనం కాపాడుకుంటేనే హిందూ ధర్మం కాపాడబడుతుందని అన్నారు. విజేతలకు వారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాధ్యులు కారంపూడి సత్యనారాయణ, గొడ్ల రాజయ్య, దేవేందర్, పాల్వంచ నాయకులు మధుసూదనాచారి, ములకలపల్లిబజరంగ్‌దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# నియోజకవర్గంపై సీఎం వరాలు కురిపించారు... నా కల నెరవేరింది

**- విలేఖరుల సమావేశంలో**

**ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

*కొత్తగూడెం, జనవరి 13 - ప్రభాతవార్త:*
కొత్తగూడెం నియోజకవర్గంపై సీఎం కేసీఆర్ వరాల జల్లుతో నా కల నెరవేరిందని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ కొత్తగూడెం నియోజకవర్గానికి సుమారు రూ.250 కోట్లు మంజూరు చేశారని, తాను అడిగినవన్నీ సీఎం ఇచ్చారని, ఆయనకు ఎంతో రుణపడి ఉంటామన్నారు. ఎప్పటినుంచో ముర్రేడు వాగు పరిసరాల ప్రజల చిరకాల కోరిక అయిన ముర్రేడు వాగుకు రెండు వైపులా రిటైనింగ్ వాల్‌ను మంజూరు చేసి సుమారు రూ.150 కోట్లు విడుదల చేస్తాననడం



ఆనందంగా ఉందన్నారు. ప్రజల మరొక చిరకాల కోరిక అయిన మైనింగ్ కళాశాలను పూర్తిస్థాయి ఇంజనీరింగ్ కళాశాలగా సీఎం గారు చేస్తాననడం, ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. నేను అడిగిందే తడవుగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి సింగరేణికి, కలెక్టర్‌కు ఆదేశాలు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు మాత్రమే పాల్వంచ, కొత్తగూడెంలలో సుమారు 60 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టించానని అన్నారు. రాజకీయంగా నన్ను అణగదొక్కేందుకు కుట్రలు చేస్తున్నారని, పరోక్షంగా ఎంతో మంది కుట్రలు చేశారని, ఇంకా చేస్తూనే ఉన్నారని, ఆ కుట్రలను చేదిస్తామని, ఎవరికీ తలవంచనను, తల ఎత్తుకునే ముందుకు పోతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఎండీ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 18 నుంచి కంటివెలుగు

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

*కొత్తగూడెం, జనవరి 13 - ప్రభాతవార్త:*
ఈ నెల 18వ తేదీ నుంచి కంటివెలుగు ఉచిత కంటి పరీక్ష కేంద్రాలను ప్రారంభించనున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి అన్ని శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నర్విహజంచారు. కంటివెలుగు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 481 పంచాయతీలు, 4 మున్సిపాలిటీల్లోని 107 మున్సిపల్ వార్డుల్లో ఈ కార్యక్రమం జరుగుతుందనిఆయన పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులు వారీగా షెడ్యూల్ తయారు చేశామని, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జరిగేలా చూడాలని కోరారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలు, రేషన్ దుకాణాల్లో కంటివెలుగు కార్యక్రమం నిర్వహణపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వో శిరీష, డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, డీపీవో రమాకాంత్, మున్సిపల్ కమిషనర్లు శ్రీకాంత్, అంకుషావలి, భద్రాచలం ఆర్డీవో రత్నకల్యాణి పాల్గొన్నారు.

# సీఎం పర్యటనలో పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగం

**- ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం**

**- గతంలో ఇచ్చిన హామీలే నెరవేర్చలేదు ఇంకా కొత్త హామీలా**

**- ప్రజలను మోసం చేస్తున్న సీఎం కేసీఆర్**

**- విలేఖరుల సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

*పాల్వంచ, జనవరి 13 - ప్రభాతవార్త:*
సీఎం కేసీఆర్ పర్యటనలో పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగం జరిగిందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు.



శుక్రవారం పాల్వంచలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నిన్న అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం జరిగిందని, సీఎం పర్యటనను అడ్డుకుంటామేమోనన్న భయంతోనే ముందస్తుగా బీఆర్‌ఎస్ నాయకులు అరెస్టులు చేయించారన్నారు. సీఎం పర్యటన పేరుతో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు అక్రమ వసూళ్లకు పాల్పడ్డారన్నారు గతంలో ఇచ్చిన ఏ హామీనే నెరవేర్చలేదని, ఇంకా కొత్త హామీలు ఇవ్వడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇది నిజంగా అప్రజాస్వామికమేనని, అరెస్టులు చేయడం సరికాదన్నారు. సీఎం పర్యటన ఒక భూటకం అని, ఇదొక అబూత కల్పన అని అన్నారు. మాయమాటలతో ప్రజలను బురిడీ కొట్టించేందుకు సీఎం చూస్తున్నారన్నారు. ఎమ్మెల్యే వనమా నియోజకవర్గ అభివృద్దికి ఎలాంటి పనులు చేయకపోయినా ఆయన వల్లనే ఇదంతా జరుగుతుందని సీఎం ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సమావేశంలో నూకల రంగారావు, బీఎన్ చారీ, కొండం వెంకన్న గౌడ్, పైడిపల్లి మనోహర్, చంద్రగిరి సత్యనారాయణ, రామునాయక్ పాల్గొన్నారు.

# 'వార్తా' పత్రిక ఒక సంచలనం

**- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో రాజకీయ నాయకులు**

*కొత్తగూడెం, జనవరి 13 - ప్రభాతవార్త:*



ప్రజల సమస్యల పరిష్కారానికి, అవినీతి, అక్రమాలను బట్టబయలు చేస్తూ వార్తా పత్రిక ఒక సంచలనం సృష్టిస్తుందని వివిధ రాజకీయ పార్టీల నాయకులు చెప్పారు. 2023 నూతన సంవత్సర వార్తా పత్రిక క్యాలెండర్లను జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు



కోనేరు సత్యనారాయణ, టీడీపీ నేత కనుకుంట్ల కుమార్, బీజేపీ అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... వార్తా పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని, మంచి టీం వర్కుతో ముందుకు పోతున్నారని, ఎన్ని పత్రికలు వచ్చినా ప్రజల్లో వార్తా పత్రికకు ఉన్న ప్రాధాన్యతను ఎవరు అడ్డుకోలేరని అన్నారు.వార్తా పేపర్





ప్రస్తానం ఇప్పటిది కాదని, మళ్లీ ప్రజల్లో పూర్వ వైభవం సంతరించుకుందని అన్నారు. మంచి మంచి కథనాలు రాస్తూ ప్రజలకు మరింత చేరువైందని అన్నారు. ఇలానే సంచలనాత్మక కథనాలు రాస్తూ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా



స్టాఫ్ రిపోర్టర్ శంకర్ బదావత్, టౌన్ రిపోర్టర్ రాము, లక్ష్మీదేవిపల్లి రిపోర్టర్ క్రాంతికుమార్, పాల్వంచ క్రైం రిపోర్టర్ కిషోర్, పాల్వంచ సంపత్, టౌన్ వాసు తదితరులు పాల్గొన్నారు.




# సంక్రాంతికి ఊరెళ్తున్నారా..?

**- మాకు సమాచారం ఇవ్వండి : సీఐ**

*కొత్తగూడెం క్రైం, జనవరి 13 - ప్రభాతవార్త:*



సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. మాకు సమాచారం ఇవ్వండి... జాగ్రత్తలు పాటించండి అంటూ వన్‌టౌన్ సీఐ బత్తుల సత్యనారాయణ సూచనలు చేశారు. సంక్రాంతి పండుగకు ఊరెళ్లే వారికి పోలీసులు పలు సూచనలు చేస్తున్నారు. తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగలు రెచ్చిపోయే అవకాశం ఉన్నందున తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తాము ఊరెళ్తున్నట్లు సోషల్ మీడియాలో షేర్ చేయకండి. దీనివల్ల ఈ సమాచారం దొంగలకు చేరి వారి ఇళ్లను టార్గెట్ చేసే అవకాశం ఉంది. ఇంట్లోని బంగారం, వెండి ఆభరణాలతో పాటు నగదును బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. ఇంటిని సెంట్రల్ లాక్ సిస్టం గల తాళాన్ని అమర్చుకోండి. మీ కాలనీలు,బస్తీల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు కానీ, డయల్ 100కు కానీ సమాచారం ఇవ్వాలన్నారు.

# తెల్లంను పరామర్శించిన మంత్రి పువ్వాడ

*కొత్తగూడెం, జనవరి 13 - ప్రభాతవార్త:*



బీఆర్‌ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జి తెల్లం వెంకట్రావ్‌ను రాష్ట్రరవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పరామర్శించారు. ఇటీవల హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను శుక్రవారం జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్యతో పాటు కలిసి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# వైఎస్‌ఆర్ టీపీ ఆధ్వర్యంలో సంక్రాంతి

*సుజాతనగర్/లక్ష్మీదేవిపల్లి, జనవరి 13 - ప్రభాతవార్త:*
నియోజకవర్గంలోని సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం గ్రామంలో మహిళలుక వైఎస్‌ఆర్ టీపీ నియోజకవర్గ ఇంచార్జి షేక్ ఖలీల్ పాషా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గడిపల్లి కవిత చీరెలు పంపిణీ చేశారు. వైఎస్‌ఆర్ సంక్షేమ పాలన మళ్లీ రావాలంటే వైఎస్ షర్మిల అక్క తెలంగాణ ముఖ్యమంత్రి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రావు, అజ్మత్ పాషా, మండె సత్యనారాయణ పాల్గొన్నారు.

**- వైఎస్‌ఆర్‌టీపీలో చేరికలు**

కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ పంచాయతీలో బీఆర్‌ఎస్, బీజేపీల పార్టీల నుంచి 50 కుటుంబాల వారు చేరారు. వీరికి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గడిపల్లి కవిత వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గడపగడపకు వైఎస్‌ఆర్‌టీపీని తీసుకెల్లడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఖలీల్‌పాషా, శోభా, ప్రేం, షబానా, నాగరాజు, సాయిరెడ్డి, నవీన్‌లు పాల్గొన్నారు.



# కంటి వెలుగులో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలి

## వీడియో కాన్ఫరేన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఆదేశాలు

*ఖమ్మం, జనవరి 13, ప్రభాతవార్త :*

కంటి వెలుగు కార్యాక్రమాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం పేర్కొన్నారు. హైదరాబాదు నుండి టెలీకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మెడికల్ ఆఫీసర్, పట్టణ పరిధిలో సంబంధిత మున్సిపల్ కమీషనర్ కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణకు నోడల్ అధికారులుగా ఉంటారన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన బృందాలను సన్నద్ధంగా ఉంచాలని అదనంగా బఫర్ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆమె అన్నారు. శిబిరం ఏర్పాటు ప్రవేశంలో



షామియాన, కుర్చీలు, టేబుల్లు అన్ని రకాల సదుపాయాలను ముందస్తుగా సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమ షెడ్యూల్, శిబికానికి ప్రజల మోబలైజేషన్ పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... జిల్లాలో 589గ్రామ పంచాయితీలు, 125వార్డులు ఉన్నట్లు మొత్తంగా 714 క్యాంపులను ఏర్పాటు చేసినట్లు, 55కంటి వెలుగు బృందాలు, 3బంపర్ బృందాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. 59 వేల 9వందల కళ్ళజోళ్ళు ఇప్పటికే జిల్లాకు చేరినట్లు, 46ఏఆర్ మిషన్‌లు అందినట్లు ఆయన అన్నారు.

శుక్రవారం మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కంటి వెలుగు కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి వర్యులచే ప్రారంభించబడే శిబిరాన్ని మోడల్ శిబిరంగా తీర్చిదిద్ది అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. కంటి వెలుగు కార్యక్రమానికి ఆహ్వాన పత్రికల పంపినీ ప్రక్రియ జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. రోజువారి, ఇంటి, వార్డు వారి సూక్ష్మ ప్రణాళిక రూపొందించి కార్యాచరణ చేయనున్నట్లు కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వివి అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా॥ బి మాలతీ, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, వైరా, మధిర, సత్తుపల్లి, మున్సిపల్ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# వనరులను బట్టి బడ్జెట్ ప్రణాళిక రూపకల్పన చేయాలి

## జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్

*ఖమ్మం,జనవరి 13, ప్రభాతవార్త :*



వనరులను బట్టి బడ్జెట్ ప్రణాళిక రూపకల్పన చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం పేర్కొన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మున్సిపల్ కమిషనర్‌లతో కలెక్టర్ ప్రీ బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రజా అవసరాలకు ప్రాధాన్యత నిచ్చి బడ్జెట్ రూపకల్పన చేయాలన్నారు. గత బడ్జెట్‌లో ఏఏ పనులు చేపట్టింది. ఎంత మేర ఖర్చు చేసింది. లక్ష్యం మేరకు ఖర్చు పెట్టని అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రీన్ బడ్జెట్‌లను సద్వినియోగం చేయాలన్నారు. గత సంవత్సర గ్రీన్ బడ్జెట్ పట్టణ ప్రగతిలో ఖర్చు వివరాలను పరిశీలించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. పన్నుల వసూళ్ళు 100శాతం జరిగేలా కార్యాచరణ చేయాలన్నారు. ఆదాయ పెంపునకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. మున్సిపాలిటీల్లో మంచి పార్కుల నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, వైరా, మధిర, సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్లు అనిత, రమాదేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



# ఆమ్లాదాడి హేయమైనది

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా॥ టి శ్రీనివాసరావు

*ఖమ్మం, జనవరి 13, ప్రభాతవార్త :*

వివిధ కారణాల వల్ల సమాజంలో ముఖ్యంగా మహిళలపై అమ్ల దాడులు పెరిగిపోతున్నాయని, ఇటువంటి కేసులలో బాధితులకు చట్టం అండగా ఉండడంతో పాటు నేరస్తులను కఠినంగ శిక్షిస్తారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా॥ టి శ్రీనివాసరావు శుక్రవారం పేర్కొన్నారు. ఈ రోజు సాయంత్రం న్యాయసేవాసదన్‌లో



అమ్లదాడిబాధితులకు, న్యాయసహాయం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అంశంపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.... కక్షలు, కార్పణ్యాలతో రగిలిపోకుండా క్షమాగుణం అలవర్చుకోవాలన్నారు. ప్రేమలో తిరస్కరించిన కారణాలతో లేక మరే కారణం వల్లనో మహిళలపై ఆమ్లదాడి చేసినట్లుయితే అట్టి నేరస్తుడిని చట్టం కఠినంగా శిక్షింస్తుందన్నారు. ఆమ్లదాడి బాధితులను అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందించాలన్నది చట్ట నిబంధన అన్నారు. న్యాయమూర్తులు ఎన్ అమరావతి, ఎన్ శాంతిసోని, పి మౌనిక, ఆర్ శాంతిలత, నాజర్, కె రాదేశ్యాం, సాంకేతికాధికారి ఎస్ ఓంకార్లు సదస్సులో పాల్గొన్నారు.

# రాజకీయాల్లో నూతన శకం ఆరంభం

## - ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగసభను విజయవంతం చేయాలి

## - ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి13:*

ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్‌పార్టీ భారీ బహిరంగసభతో దేశరాజకీయాల్లో నూతన శకం ఆరంభంకానుందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు నందు పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ ముఖ్యనాయకులు,



ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేవంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్‌పార్టీ భారీబహిరంగసభకు భారీసంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, యూనియన్ల నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సభతో దేశ రాజకీయాల్లో నూతన శకం ఆరంభం కానుందన్నారు. సభకు సీఎం కేసీఆర్‌తో పాటు ముగ్గురు సీఎంలు కేజ్రీవాల్, విజయన్, భగవంత్‌మాన్, మాజీ సీఎం అఖిలేష్‌యాదవ్‌లు హాజరవుతున్నారన్నారు. పినపాక నియోజకవర్గంలోని అన్నిగ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీశ్రేణులను తరలించాలని పార్టీ నేతలకు సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ వందసీట్లు గెలవడం ఖాయమన్నారు. ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగసభకు ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. పార్టీ నేతలు ఒకే వేదికపైకి వచ్చి ప్రజలకు సందేశమిచ్చే మహోన్నతఘట్టానికి ఖమ్మం సభ వేధిక కాబోతుందన్నారు. బీఆర్ఎస్ ఏర్పడిన తర్వాత పార్టీ ఏర్పాటుచేసిన సభపై యావత్‌దేశం దృష్టిసారించిందన్నారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గంలోని ఆయా మండలాల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

## - పద్మశాలీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో ప్రభుత్వవిప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి13:*



అన్నివర్గాల అభ్యున్నతే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పద్మశాలీభవన్ నందు పద్మశాలీసేవాసంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పద్మశాలీల కోసం రాష్ట్రప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. పద్మశాలీల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అన్నివిధాలా కృషిచేస్తుందని, స్థానికంగా ఏమైనా సమస్యలున్నా తాను తీర్చేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని, ముఖ్యంగా రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, జి.వెంకటేశ్వర్లు(జీవీ), రుద్ర నాగరాజు, కురి నర్సింహారావు, ఆర్.లక్ష్మీనారాయణ, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ సెంచరీ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

సంక్రాంతి సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని స్థానిక న్యూసెంచరీ హైస్కూల్ నందు సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఆశిక్ లైక్ ఆధ్వర్యంలో విద్యార్థినిలుచే ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# దళిత న్యాయవాదులపై ఆధిపత్య కులాల దాడి హేయమైన చర్య

**జిల్లా కోర్టు ఎదుట**

**న్యాయవాదుల నిరసన**

**న్యాయవాద దంపతులను**

**ఫోన్‌లో పరామర్శ**

**ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**



*ఖమ్మం,జనవరి 13, ప్రభాతవార్త :*

ఖమ్మంలో న్యాయవాద దంపతులు క్రిస్టఫర్ అనురాధలపై సీపీఐ నేలకొండపల్లి మండల



కార్యదర్శి భానుప్రకాష్ కొందరు గుండాలు దౌర్జన్యం చేసి కులంను దూషిస్తూ విచక్షణారహితంగా కొట్టి బెదిరించి దాడి చేసిన వారిని వెంటనే ఆరెస్ట్ చేయలని బహుజన సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డా॥ అల్లిక వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. జిల్లా కోర్టు ఎదురుగా ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5రోజున రిలే నిరాహార దీక్షలకు సంఘీభావంగా వారు మాట్లాడుతూ... నగరం నడిబొడ్డున దళిత న్యాయవాదులపై నదాడి జరిగి 5జులు అవుతన్న ఇప్పటివరకు దోషులను ఆరెస్ట్ చేయకపోవడం వెనుక అధికార పార్టీ మంత్రి అండదండల వల్ల పోలీసులు చర్య తీసుకోలేకపోతున్నారని, న్యాయవాదులకే రక్షణ కల్పించలేకపోతే న్యాయవాదుల మీద దాడి చేసిన వారిని ఆరెస్ట్ చేయలేకపోతే సామాన్య ప్రజలకు ఏమి న్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాఆద దంపదులపై దాడి చేసి చూపించిన వారిని ఆరెస్టు చేసి న్యాయం చేసే వరకు బహుజన సమాజ్ పర్టీ వారికి అండగా ఉండి వారి ఉద్యమానికి క్రియాశీలక మద్దతు తెలియజేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా దాడికి గురైన క్రిస్టపర్ అనురానధ దంపతులను బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా॥ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ టెలిఫోన్‌లో పరామర్శించి ధైర్యంగా ఉండండి. బహుజన సమాజ్ పార్టీ మీకు అండగా ఉండి న్యాయం జరిగే వరకు పోరాడుతుందని అన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా బహుజన సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా జనరల్ సెక్రటరీ పీసీ వీరస్వామి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి దామళ్ళ సత్యనారయణ, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జ్, జిల్లా కార్యదర్శి ఐతగాని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ము ప్రసాదరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




## కంటి వెలుగు ప్రోగ్రాం పై అవగాహన

*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 12, ప్రభాతవార్త :*



పీహెచ్‌సి డాక్టర్స్‌తో కంటి వెలుగు ప్రోగ్రాం గురించి మీటింగ్ కండక్ట్ చేశారు. ఈ మీటింగ్‌లో కంటి వెలుగు ఏలా కండక్ట్ చేయాలి.... ఎవరెవరు అందుబాటులో ఉండాలని, సూచనలు డాక్టర్స్, కంప్యూటర్ ఆపరేటర్ సిబ్బందికి సూచించారు. అంతే కంటి వెలుగు ప్రోగ్రాం ఉన్నన్ని రోజులు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఇంటికి వెలుగు సిబ్బంది అందరూ డ్యూటీలకు తప్పనిసరిగా హాజరు కావల్సిందిగా ఆదేశించారు. ఈ కంటి వెలుగు ప్రోగ్రాంని నిర్లక్ష్యం చేయకుండా నిర్వహించవల్సిందిగా ఆదేశించారు. ప్రోగ్రాం అన్ని రోజులు డాక్టర్స్, కంప్యూటర్ సిబ్బంది అందరూ తప్పనిసరిగా డ్యూటీలకి హాజరు కావాల్సిందిగా ఆదేశించారు. కంటి వెలుగు ప్రోగ్రాంని డాక్టర్స్, మున్సిపల్ మెప్మా అందరూ కలిసి కో ఆర్డినేట్ అయ్యి సక్సెస్ చేయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డిప్యూటీ డీఎంహెచ్‌వో రాంబాబు, డాక్టర్స్, కంప్యూటర్ ఆపరేటర్, అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, డీఎంసీ సుజాత పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సంక్రాంతి శోభ

*ఖమ్మం విద్యావిభాగం, జనవరి 13, ప్రభాతవార్త :*



సంక్రాంతి పండుగ సంబురాలతో "స్మార్ట్ కిడ్జ్ పాఠశాల" పరవశించి ంది. ప్రకృతికి అనుసంధానంగా వివిధ రకాల సంబురాల మేడవింపుగా "స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో చిన్నారులు సంక్రాంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా లక్ష్మీదేవి స్వాగతం పలుకుతూ, భోగి మండలు వేసి బోగి పాటలు పాడుతూ చిన్నారులు అలరించారు. రంగురంగుల ముగ్గులతో రంగవల్లులతో పాఠశాల ప్రాంగణమతా ముస్తాబుగా తయారుచేసి చిన్నారులు వివిధ రకాల వేషదరణలతో నూతన వస్త్రాలను ధరించి పాడింపటలు రైతు వేషాధా రణలో గోమాతలను ప్రదర్శిస్తూ, చేలో ధాన్యం రాశులను ప్రదర్శిస్తూ, ఎడ్లబండి పై పంటను ఇంటికి తీసుకొచ్చే నమూనా చిత్రాలతో విద్యార్థులు ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచారు. సంక్రాంతి పండుగ సందర్భంగా భోగిపండ్లను పోసి ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రసవత్తంగా సాగుతున్న యూసఫ్ క్రికెట్ కప్

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*




బూర్గంపహాడ్ మండల కేంద్రంలో జరుగుతున్నటువంటి 15వ యూసఫ్ మెమోరియల్ క్రికెట్ కప్ టోర్నమెంట్ రెండు రోజు ఆసక్తికరంగా సాగాయి. మొదటి మ్యాచ్‌లో ములకలపల్లి ఫ్రెండ్స్ జట్టుపై చేజింగ్ లెవెల్ జట్టు విజయం సాధించగా రెండోవ మ్యాచ్‌లో సంజీవరెడ్డిపాలెం జట్టుపై శ్రీరామ్ ఎలెవన్ పాల్వంచ విజయం సాధించింది. మూడో మ్యాచ్‌లో ఆర్‌కే మణుగూరు జట్టుపై ధోని ఎలేవేన్ పాల్వంచ విజయం సాధించింది. నాలుగు మ్యాచ్‌లో చంద్రుగొండ జట్టుకి నాయక్ ఎలెవన్ కొత్తగూడెం మధ్య మ్యాచ్ టైగా ముగిసింది. తదనంతరం జరిగిన సూపర్ ఓవర్ మ్యాచ్‌లో నాయక్ ఎలేవన్ కొత్తగూడెం జట్టుపై చంద్రుగొండ జట్టు విజయం సాధించింది. సూపర్ ఓవర్‌ల రెండు పరుగులు మాత్రమే ఇచ్చిన చంద్రుగొండ బౌలర్ కిరణ్‌కి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ దక్కింది.

## సర్వజ్ఞలో మిన్నంటిన సంక్రాంతి సంబురాలు

*ఖమ్మం విద్యావిభాగం, జనవరి 13, ప్రభాతవార్త :*



నగరంలోని సర్వజ్ఞ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబురాలు అంబరాన్యనంటేలా జరిగాయి. ఈ సంబురాలకు ముఖ్య అతిధిగా హాజరైన పాఠశాల డైరెక్టకర్స్ రాజా వాసిరడెడ్డి, నాగేంద్రకుమార్, నీలిమలు తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యర్ధిని, విద్యార్ధుల పాఠశాలల్లో సంక్రాంతి మయుగ్గులు వేసి, గొబ్బెమ్మలను పెట్టి గంగిరెద్దులను ఆడించి, భోగి మంటలు వేసి, హరిదాసు సంకీర్తనలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్న పిల్లలకు నాగేంద్రకుమార్, నీలిమలు బోగి పండ్లు పోసి సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను విద్యార్ధులకు వివరించారు. ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయులు, ఉపధ్యాయేతర సిబ్బంది, విద్యార్ధులు పాల్గొన్నారు.



## షైన్ ఇండియా స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి పండుగ వేడుకలు

*ఖమ్మం (విద్యావిభాగం, జనవరి 13, ప్రభాతవార్త :*

ఖమ్మం నగరం బురహాన్‌పురంలోని షైన్ ఇండియా స్కూల్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు రంగోలి, గాలిపటం (కైట్) పోటీలను నిర్వహించారు. చిన్నారులు పాఠశాల ఆవరణలో సంక్రాంతి ముగ్గులు వేశారు. గాలి పటాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో షైన్ ఇండియా స్కూల్ చైర్మన్ తాళ్ళూరి సృజన్‌కుమార్, కరస్పాండెంట్ తాళ్లూరి ఉషారాణి, పాఠశాల ఉపాద్యాయులు పాల్గొన్నారు.



## నిత్యాన్నదానానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి భద్రాచలం పట్టణం తాతగుడి సెంటర్‌కు చెందిన మహేద్ సుశీల లక్షరూపాయల విరాళాన్ని శుక్రవారం దేవస్థాన అధికారులకు అందజేశారు. శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన ఈమె దర్శనానంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.




# శ్రద్ధగా చదివి లక్ష్యాన్ని సాధించాలి

**- మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి13:*

తెలంగాణ రాష్ట్ర పోలీస్‌శాఖ నిర్వహించిన రిక్రూట్‌మెంట్ ర్యాలీ ప్రాథమిక పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుచుకునేందుకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో శారీరకధారుడ్య, వ్రాతపరీక్షలకు ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడం జరిగిందని, అభ్యర్థులు శ్రద్ధగా చదివి లక్ష్యాన్ని సాధించాలని మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియం నందు కార్పోరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఉచిత శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో మొత్తం 60మంది అభ్యర్థులు శిబిరానికి హాజరుకాగా.. ప్రిలిమినరీ దేహధారుడ్య పరీక్షల్లో మొత్తం 52మంది ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. పోలీస్‌శాఖలో ఉద్యోగం పొందేందుకు చివరి అంకమైన వ్రాత పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను నిపుణుల సలహాలతో కొనుగోలుచేసి స్థానిక పీవీకాలనీ సీఈఆర్‌క్లబ్ గ్రంధాలయం నందు అందుబాటులో ఉంచామని తుది వ్రాత పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంబంధిత సబ్జెక్టుల నందు అభ్యర్థులకు శిక్షణనిచ్చేందుకు తగిన అర్హత, ఆసక్తిగల అధ్యాపకులు తమ పూర్తి వివరాలతో కూడిన ధరఖాస్తులను, పూర్వ అనుభవ సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలను జతచేసి జీఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్ట్‌మెంటు విభాగంలో అందజేయాలన్నారు. ఇందుకు ఎంపికైన ఫ్యాకల్టీలకు గౌరవవేతనం ఇవ్వడం జరుగుతుందని, అర్హత, ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# సింగరేణి ఉద్యోగుల ఔదార్యం అభినందనీయం

**- మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి13:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలోని ఉద్యోగుల ఔదార్యం అభినందనీయమని ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక జీఎం కార్యాలయం ఆవరణలో కార్యాలయంలో పనిచేసే అధికారులు, మినిస్ట్రీయల్ స్టాఫ్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న కాంట్రాక్టు కార్మికుడు గోపయ్యకు రూ.92,970లను తమ వంతు ఆర్థిక సహాయంగా, ఒక నెల నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం పాల్గొని ఆయన చేతులమీదుగా గోపయ్యకు



నగదును అందజేసి మాట్లాడారు. అనారోగ్యంతో బాధపడుతున్న కాంట్రాక్టు కార్మికునికి సేవాదృక్పదంతో ఆర్థిక సహాయాన్ని అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్), డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(పర్చేజ్) శ్రీనివాసమూర్తి, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, రాంబాబు, జీఎం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి13:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో శుక్రవారం ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి చేతులమీదుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం సంస్థ సాధిస్తున్న బహుముఖ ప్రగతికి, సంక్షేమానికి, సామాజిక సేవలకు ప్రతీకగా కొత్త క్యాలెండర్‌ను రూపొందించినట్లు ఆయన తెలిపారు. సింగరేణీయులందరికి ప్రేరణ కలిగేలా, నూతనోత్సాహం కల్గించేలా సంస్థ సీఅండ్ఎండీ ఎన్.శ్రీధర్ ఆదేశాలమేరకు కొత్తక్యాలెండర్ రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(పర్చేజ్) శ్రీనివాసమూర్తి, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, రమేష్, రాంబాబు, సీత తదితరులు పాల్గొన్నారు.

## రక్షణను మరువకండి

**- మణుగూరు ఏరియా రక్షణ అధికారి జె.వెంకటరమణ**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి13:*



ఉత్పత్తిని సాధించేదశలో రక్షణను మరువవద్దని మణుగూరు ఏరియా రక్షణ అధికారి జె.వెంకటరమణ అన్నారు. ఆయన శుక్రవారం పైలెట్‌కాలనీ దుర్గ ఓబీకంపెనీలో నిర్వహించిన 'ప్రమాదాల నివారణ - కాంట్రాక్టు కార్మికుల బాధ్యత' అనే అంశంపై అవగాహన కల్పించారు. తప్పనిసరిగా రక్షణ సూత్రాలు ప్రతీఒక్కరు పాటించాలన్నారు. అనంతరం సమూహిక రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పీకేఓసీ ప్రాజెక్టు మేనేజర్ మాలోత్ రాముడు, రాజారాం, దుర్గాప్రసాద్, ముత్తుకుమార్, ఎస్డీ.నాసర్‌పాషా, అఫ్జల్, సాయి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగుపై అవగాహన సదస్సు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి13:*

మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఈ నెల 18న 2వ విడత కంటివెలుగు ప్రారంభం కానున్న నేపథ్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత కంటివెలుగుపై అవగాహన కల్పిస్తూ డాక్టర్ శివకుమార్ మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిషాత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వంతెన నిర్మాణ పనులు పరిశీలన

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండలంలోని మొతె పెదవాగుపై నిర్మస్తున్న వంతెన నిర్మాణ పనులను శుక్రవారం తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు పరిశీలించారు.4.50 కోట్లతో వంతెన పనులు ప్రారంభం కాగా ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి.పనులను క్షత్రస్థాయిలో పరిశీలించిన ఆయన త్వరలో వంతెన నిర్మాణ పనులు పూర్తవుతాయని తెలిపారు.వంతెన అందుబాటులోకి రానుండడంతో వచ్చే వర్షాకాలంలో వెంకట్రాంపురం,బర్లగూడెం,రఘునాథపాలెం గ్రామాల ప్రజల కష్టాలు తొలిగిపోనున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల రావుల సోమయ్య,బుడగం రాము,కొంపెల్లి పెద రామలింగం,అక్కిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ -5,6 నందు షటిల్‌కోర్ట్ ప్రారంభం

*పాల్వంచ, ప్రభాతవార్త :*

కేటీపీఎస్ 5 మరియు 6 స్టేజ్ కేఎస్‌పీ క్యాంపు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన షటిల్‌కోర్టు, వేదికను కేటీపీఎస్ -5,6 దశల ఛీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్‌రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు జీ.వీ.ధర్మారావు, పీ.కృష్ణ, టి.సత్యనారాయణ, బీ.మోక్షవీర్, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరి టీ.వీరాస్వామి, కాలనీ వెల్ఫేర్ సెక్రటరి ఎం.శ్రీనివాస్, వెల్ఫేర్ ఏడీఈ భాగం రాధాకృష్ణ, కలనీ రెసిడెంట్స్ సివిల్ విభాగం తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*

భద్రాచలం పట్టణ మహిళా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదర్శనగర్ కాలనీలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు వసంతాల రాజేశ్వరి, తుమ్మల రాణి నాయకత్వంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఆదర్శనగర్ కాలనీ మహిళలు ఎంతో ఉత్సాహంగా పోటీలో పాల్గొని సంక్రాంతి సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేసే విధంగా ముగ్గులను రంగులతో ఎంతో అందంగా వేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, మాజీ గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిధులుగా పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి తెల్లం నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా రంగా, సరేళ్ళ వెంకటేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల్ల రాము, నిట్ట రాజు, పట్టణ మహిళా కాంగ్రెస్ నాయకులు కట్ట కళ్యాణి, ఒంపోలు దేవకి, సోంపక నీరజ, జగ్గుకుమారి, మాదేటి విజయ, రూప, నాగమణి తదితరులు పాల్గొన్నారు.






# కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోండి



ఇల్లెందు, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటివెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కోరారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కంటి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అంకుషావలి, వైద్యురాలు డాక్టర్ కవిత, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు వాంకుడోతు తార, మొగిలి లక్ష్మి, ఎలమందల వీణ, కటకం పద్మావతి, గిన్నారపు రజిత, అంకెపాక నవీన్‌కుమార్, జేకే శ్రీనివాస్, వారా రవి, కుమ్మరి రవీందర్, కోఆప్షన్ సభ్యులు బాస శ్రీనివాస్, డీఈ రచ్చ రామకృష్ణ, ఏఈ శంకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నోట రోళ్లపాడు రిజర్వాయర్ మాటేది



ఇల్లెందు, ప్రభాతవార్త : జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భాన్ని పురస్కరించుకొని బీజేపీ ముఖ్య నేతల సమీక్షా సమావేశం శుక్రవారం ఇల్లెందులో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతిని గుగులోత్ రాంచందర్‌నాయక్ మట్లాడుతూ ముఖ్యమంత్రి నోట రోళ్లపాడు రిజర్వాయర్ ప్రస్తావన లేదని ఎద్దేవా చేశారు. రాకరాక జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి జిల్లాకు ఏదో తెస్తారని అనుకుంటే తాను శంకుస్థాపన చేసిన రోళ్లపాడులో బహిరంగసభ పెట్టి సీతారామ ప్రాజెక్టు నీటితో రోళ్లపాడును రిజర్వాయర్‌గా నిర్మించి నియోజకవర్గాన్ని ఆంధ్రా కోనసీమను తలపించే విధంగా చేస్తానన్న వాగ్దానం ఎందుకు గుర్తు రాలేదని ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో బొందలగడ్డగా మారిన ఇల్లెందు ఓపెన్ కాస్ట్ విధానాన్ని రద్దు చేసి భూగర్భ గనులను మళ్లీ తీసుకొస్తామని కూడా చెప్పారని, భద్రాద్రి రామయ్య గుడి అభివృద్ధికి రూ.వంద కోట్లు ప్రకటించారని వాటి ప్రస్తావన లేదని అన్నారు. చిత్తశుద్ధితో ఇకనైనా రోళ్లపాడు రిజర్వాయర్ పనులు చేపట్టాలని, గుండాల మండలంలోని కాచనపల్లిలో భూగర్భ గనులు ప్రారంభించి బొగ్గుకు పట్టినిల్లయిన బొగ్గుట్టకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సోమసుందర్, నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపి పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలు, పంచాయతీలకు నిధులు కేటాయించడం హర్షనీయం



ఇల్లెందు, ప్రభాతవార్త : కొత్తగూడెంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ సముదాయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సిపాలిటీలు, పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించడం పట్ల ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లెందు మున్సిపాలిటీకి రూ.25 కోట్లు, ప్రతీ పంచాయతీకి రూ.10 లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించడంతో పట్టణంతో పాటు, పల్లెలు కూడా అభివృద్ధికి బాటలు వేసినట్లు అవుతుందని తెలిపారు. ప్రత్యేక ఫండ్ కింద మంజూరీ చేస్తున్నట్లు ప్రకటించడం, ఆ నిధులు త్వరలోనే విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర రథసారధి ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, అభివృద్ధి పథంలో ముందడుగు దిశలో కొనసాగుతున్న ఇల్లెందు మున్సిపాలిటికీ మరోసారి ప్రత్యేక ఫండ్ రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## అనారోగ్యంతో రిటైర్డ్ జేపీఏ మృతి



పాల్వంచ, జనవరి 13 - ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతున్న పాల్వంచ సీతారాంపట్నం నివాసి, కేటీపీఎస్ రిటైర్డ్ జేపీఏ దారం నరసయ్య గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న యూనియన్ నాయకులు, పట్టణ ప్రముఖులు ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## రెడ్‌స్టార్ క్లబ్ స్ఫూర్తిదాయకం




గార్ల, జనవరి13 ప్రభాతవార్త: మండల పరిధి పినిరెడ్డిగూడెం అతిచిన్న గ్రామంలో రెడ్‌స్టార్ బ్లెడ్ డోనర్స్‌గా ఏర్పడి రాష్ట్రవ్యాప్తంగా సభ్యులు సంస్థ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తాన్ని అందిస్తు ప్రాణదాతలు నిలుస్తుండటం గర్వకారణమే కాక సమజానికి స్ఫూర్తిదాయకమని, అందుకు సంస్థ సభ్యులను అభినందించదగిన విషయమని ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియానాయక్, ఎమ్మెల్సి తాతామధు సూదన్,లు అన్నారు. రెడ్‌స్టార్ బ్లెడ్‌డోనర్స్ క్లబ్ 3వ వార్షికోత్సవం సందర్భంగా తలసెమిమియా వ్యధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తాన్ని అందించాలనే లక్ష్యంగా శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరానికి వారు ముఖ్య అతిధులుగా పాల్గొని రక్తదానశిబజరాన్ని, సంస్థ లోగోను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు అన్నిదానాలలో కన్నా ప్రాణాలను నిలిపే రక్తదానం మహాగొప్పదని యువత ప్రతి ఒక్కరు రక్తాన్ని దానం చేయుటకు ముందుకు రావాలని సూచించారు. ఆసుపత్రులలో ప్రాణాపాయ స్థితిలలో ఉన్న వారికి రాష్ట్రంలోని వివిధ జిల్లాలో 331మంది రక్తాన్ని అందించి సమాజంలో అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. సంస్థ సభ్యుల ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని యువత రక్తదానంలో భాగస్వాములు కావాలని అన్నారు. అనంతరం సంస్థ వార్షికోత్సవ కేక్‌ను కట్‌చేసి అభినందించారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, మేజర్‌సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎస్సై బాణోత్ వెంకన్న, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, చింత ఎల్లయ్య, ప్రవేటు వైద్యులు మహేందర్‌రెడ్డి, క్లబ్ కన్వినర్ చింత కొండల్‌రావు, కో-కన్వినర్ వంగూరి ప్రణయ్, సభ్యులు కొండయ్య, మందులఉపేందర్, శ్రీను, చందు, దప్పుశ్రీను, నరేష్, రణదీర్, నరేష్, వెంకటేష్, సాయి, మహేష్, రాంబాబు, సిద్ధు, రాజేష్, రమేష్, రాజశేఖర్, సిపిఎం నాయకులు కందునూరి శ్రీనివాస్, ఈశ్వరలింగం, బిఆర్‌ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, టిజెఎస్ రాష్ట్రనాయకులు మురళి తారకరామారావు, భూక్యహరి, తదితరులున్నారు.

## గార్లలో ముగ్గుల పోటీలు

గార్ల, జనవరి13 ప్రభాతవార్త: ముగ్గులతో పండుగ సంప్రదాయాలను గుర్తు చేసుకొనే సంక్రాంతి పండుగను పురష్కరించుకొని శుక్రవారం ఐద్వ, డివైఎఫ్ఐ మండల కమిటి ఆద్వర్యంలో స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయం సమీపంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, ఐద్వ, డివైఎఫ్ఐ నాయకులతో కలిసి ముగ్గుల పోటీలను ప్రారంభించగా, ముగు ్గల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతుల అందజేసే కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియానాయక్ ముఖ్య అతిధిగా పాల్గొని బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఇంటిముందు ముగ్ ్గలు ఇంటికి ఎంతో అందాన్ని సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేస్తాయని, ముగ్గులు వేయడం మహిళలకు ఎంతో ఇష్టమని, అదిఒక కళఅని మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తుందన్నారు. ప్రతియేటా సంక్రాంతి పండుగ సందర్భంగా సంప్రదాయాలను గుర్తు చేసేవిధంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనయమన్నారు. ఐద్వ, డివైఎఫ్ఐ మండల కమిటిని వారు అభినందించారు. ప్రధమస్థాన ంలో అలవాల జ్యోతి, ద్వితీయ స్థానంలో మోడెం కళాంజలి, తృతీయస్థానంలో గన్నెబోయిన సంధ్య, నాల్గవ స్థానంలో మల్లెలశ్రావణి, పాల్గొన్న వారికి కన్సోలేషన్ బహుమతులను ఆమే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

## రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయండి



టేకులపల్లి, ప్రభాతవార్త: ప్రగతిశీల మహిళ సంఘం రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని పివోడబ్ల్యు మండల అద్యక్ష కార్యదర్శులు భూక్య చిన్ని, నోముల కళావతి పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రగతిశీల మహిళ సంఘం రాష్ట 3వ మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 28,29 తేదిలలో మహబూబాద్ జిల్లాలో జరిగే రాష్ట మహాసభలను మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తోటకూరి చిట్టెమ్మ, కృష్ణవేణి, రాజేశ్వరి, కమల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రోస్టర్ రిజిష్టర్ ఏర్పాటు చేయాలి

టేకులపల్లి,ప్రభాతవార్త: రోస్టర్ రిజిస్టర్స్ ఇంటర్నల్ ఎక్స్ ర్నల్ రెండు కలిపి ఒకటే రోస్టర్ రిజిస్టర్ మైంటైన్ చేయడం వలన పోస్ట్ ఇంటర్నల్‌లో ఉందా ఎక్స్ ర్నల్‌లో ఉందా తెలుసుకోవడం ఇబ్బందిగా ఉన్నందున్న ఇంటర్నల్ ఎక్స్ నల్ వేరు వేరుగా రోస్టర్ రిజిస్టర్ ఏర్పాటు చేయాలని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో డైరెక్టర్ పా చంద్రశేఖర్,జనరల్ మేనేజర్ బసవయ్య,జనరల్ మేనేజర్ ఆనందరావును కోరారు.అదేవిధంగా బదిలీ వర్కర్ థర్డ్ లిస్టులో మెడికల్ ఫీట్ అయిన వాళ్లందరికి అపాయింట్మెంట్ ఆర్డర్స్ సంక్రాంతి శుభాకాంక్షలతో అందించాలని,గిరిజన ఉద్యోగుల సంఘాల ప్రతినిధులతో ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేసి వాటి మినట్స్ కాపీను నేషనల్ కమిషన్‌కు పంపించాలని,సింగరేణి యాజమాన్యం అధికారికంగా జరిపే ప్రోగ్రాంలో గిరిజన ఉద్యోగుల నాయకులను ప్రతి ఏరియా నుండి ప్రెసిడెంట్ లేదా సెక్రటరిని, కార్పోరేట్ లేవల్లో జరిగే ప్రోగ్రాంలోసెంట్రల్ కమిటీ ప్రసిడెంట్, జనరల్ సెక్రటరిని పిలవాలని డైకెక్టర్‌లను పిలవానలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ భాస్కరరావు, చీఫ్ లైసెన్ ఆఫీసర్ కృష్ణయ్య, డిప్యూటి జనరల్ సెక్రటరి భూక్య వెంకట్రావు, వైస్ ప్రెసిడెంట్ రాంసింగ్, అనిల్,సింగరేణి గిరిజన ఉద్యోగుల రాష్ట ప్రధాన కార్యదర్శి భూక్య నాగేశ్వరావులు పాల్గొన్నారు.

## నేడు సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

ఇల్లెందు, ప్రభాతవార్త : ఈనెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్‌ఎస్ బహిరంగా సభ విజయవంతం చేసేందుకు ఇల్లెందు నియోజకవర్గం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆధ్వర్యంలో ఈనెల 14న ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెం సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద గల ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నారు.

సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు హాజరుకానున్నారు. వారితో పాటు రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వరరెడ్డి, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తాతా మధు, టీఎస్ ఎంబీసీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, పులిగండ్ల మాధవరావులు పాల్గొననున్నట్లు బీఆర్‌ఎస్ నాయకులు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీ పరిధిలోని పార్టీ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# నందిపాడులో ముగ్గుల పోటీలు




**అశ్వారావుపేట రూరల్, జనవరి 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందిపాడు గ్రామంలో శుక్రవారం పివైఎల్, పిఓడబ్ల్యూ ఆరుణోదయ రాష్ట్ర సంఘాల పిలుపులో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలను సిపిఐఎంఎల్ ప్రజాపంథా



జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గోకినేపల్లి ప్రభాకర్ ప్రారంభించగా ఈ పోటీలలో 13టీమ్‌లు 50 మంది మహిళలు పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలు ముగ్గులను పరిశీలించి విజేతలకు ప్రకటించారు. ప్రధమ బహుమతి కారం పద్మావతి, ద్వితీయ బహుమతి సోడెం అనురాధ, తృతీయ బహుమతి కారం లక్ష్మిలె గెలుచున్నారు. ఈ కార్యక్రమంలో కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణరావు, కుంజా అర్జున్, ధర్ముల శ్రీరాములు, వెంకటేశ్వరావు, కారం మల్లేశు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో మంచు ప్రభావం
## పట్టణాన్ని కమ్మేసిన పొగమంచు



**అశ్వారావుపేట రూరల్, జనవరి 13 ప్రభాతవార్త** అశ్వారావుపేటలో శుక్రవారం తెల్లవారుజామున 6 గంటల నుండి దాదాపు 9గంటల వరకూ మంచు ప్రభావం చూపడంతో మంచుతో పట్టణాన్ని కమ్మేసింది. దీంతో రహదారులు కనిపించక పోవడంతో వాహనదారులు ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. మంచుతో పాటు చలిప్రభావం కూడా అధికంగా ఉండటంతో పలు రకాలుగా ప్రజలు అవస్థలు పడటం జరిగింది. మంచు ప్రభావంతో రహదారులు కనిపించక పోవడంతో 8గంటల సమయంలో కూడా వాహన దారులు లైట్‌లను వేసుకొని వాహనాలను నడపడం జరిగింది. అంతే కాకుండా సాదారణ వేగం కన్నా అతి తక్కువగా వాహనాలను ప్రధాన రహధారిపై డ్రైవర్‌లు నడుపుతూ ఇబ్బందులు పడ్డారు. 8గంటల వకకూ మంచు దట్టంగా కమ్మేసి ఉండటంతో ఇళ్ళను వదిలి ప్రజలు బయటకు రాలేదు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఇళ్ళకే పరిమితమయ్యారు.

## కళాశాలలో ముగ్గుల పోటీలు




**అశ్వారావుపేట రూరల్, జనవరి 13 ప్రభాతవార్త:** అశ్వారావుపేటలో గల వికెడివి కళాశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో పలువురు విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని పలు రకాల ఆకర్షణీయమైన, ఆలోచింపచేసే ముగ్గులను వేశారు. అనంతరం వారికి బహుమతులు అందజేశారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు

**చుంచుపల్లి, జనవరి 13 - ప్రభాతవార్త:** రుద్రంపూర్ పంచాయతీ సర్పంచ్ గుమ్మడి సాగర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. రుద్రంపూర్, గౌతంపూర్, ధన్‌బాద్ పంచాయతీలకు చెందిన మహిళలకు ఈ పోటీలు నిర్వహజంచారు. మూడు పంచాయతీల్లో ఉన్న మహిళలకు అధిక సంఖ్యలో పాల్గొని ముత్యాల ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పరమేష్, టీఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు ఉమర్, నిమ్మల సాగర్, రాజేంద్రప్రసాద్, వార్డుమెంబర్ పద్మ, జయరాజు పాల్గొన్నారు.

# పార్టీలోనే ఉండి పార్టీకి ద్రోహం చేయొద్దు: తాతా మధు, ఎర్రోళ్ళ శ్రీనివాస్,బానోత్ హరిప్రియ

## 18న ఖమ్మం సీఎం సభకు భారీగా తరలిరండి...





**కామేపల్లి, ప్రభాతవార్త:** అభివృద్ధి సంక్షేమ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాసరావు, ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు.ఈ నెల 18న ఖమ్మంలో సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ బహిరంగ సభ విజయవంతం కోరుతూ కామేపల్లి మండలం కొత్త లింగాల మేకల ధనలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన మండల టీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల్లో సాధించిన అభివృద్ధి ప్రగతికి కేంద్ర ప్రభుత్వం పలు అవార్డులు ఇస్తుందని ఇతర రాష్ట్రాలు తెలంగాణ అభివృద్ధిపై ఆసక్తి చూపిస్తున్నాయన్నారు.గతంలో రైతులు నీటి వనరులు లేక నానా కష్టాలు పడ్డారని తమ ప్రభుత్వం పలు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించుకోవడం వల్ల రెండు కోట్ల టన్నుల వరి ధాన్యం పండుతుందని దీంతో తెలంగాణ సిరుల ధాన్యగారంగా మారిందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో తాగు సాగు నీటికష్టాలు లేకుండ పోయాయని రైతులకు 24గంటల ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మీ, రైతుబంధు పెన్షన్లు అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.దేశం చూపు కేసీర్ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఉందని అలాంటి నేత దేశానికి అవసరమని అన్ని పార్టీలు గుర్తిస్తున్నాయని వారు పేర్కొన్నారు.వాస్తవులను



గుర్తించని కొంతమంది పిచ్చోళ్ళు పిచ్చి పిచ్చి వాగుడు వాగుతున్నారని వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు.ఈ నెల 18వ,తేదీన ఖమ్మంలో జరిగే కేసీఆర్ బహిరంగ సభకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని వారు కోరారు.కామేపల్లి మండలం నుండి 15వేల మంది పార్టీ శ్రేణులను సీఎం సభకు తరలించాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో ఎంపీపీ బానోతు సునీత రాందాస్, టీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ధనియాకుల హన్మంతరావు, గుగులోత్ సుందర్, జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరరావు,కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, పార్టీ మండల, జిల్లా నేతలు మల్లెంపాటి శ్రీనివాసరావు, సామా మోహన్‌రెడ్డి, వడియాల కృష్ణారెడ్డి, మూడు కృష్ణప్రసాద్‌నాయక్, అజ్మీర రాందాస్‌నాయక్, కన్నమాల రాంబాబు, గండమాల చందర్‌రావు, మేదర శ్రీనివాస్, సర్పంచులు జె.లూసీ,మూడు దుర్గాజ్యోతి, ఎంపీటీసీలు జి.గబ్రునాయక్, సునీత, బోడేపూడి అనురాధ, బోడేపూడి వీరప్రతాప్, అజ్మీర బన్సీ, హేమ్లా నాయక్, తాటిపల్లి నర్సింహారావు, ముత్తిబోయిన రామ్మూర్తి, గుండ్ల రవిబాబు, ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య, గోపి సత్యనారాయణ, బట్టు శంకర్‌నాయక్, ఏపూరి పాపారావు, కొనకంచి శంకర్‌రావు, గుది సూర్యం, కోళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



## ఆసుపాకలో గడప గడపకు కాంగ్రెస్



**అశ్వారావుపేట రూరల్, జనవరి 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆసుపాక గ్రామంలో శుక్రవారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు బాణోతు దంజు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసిన అభివృద్ధి, పోడు భూములకు పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల గురించి వివరించారు. పలువురికి పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా ధంజునాయక్ మాట్లాడుతూ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ ఉందని అందరూ రాబోయే ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నామని అంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్లిపల్లి దేవరాజ్, మైలవరం మల్లి, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవకు ఎల్‌ఓసి మంజూరి చేసిన ఎమ్మెల్యే



**అశ్వారావుపేట రూరల్, జనవరి 13 ప్రభాతవార్త:** మండలంలోని ఓ పేద కుటుంబానికి వైద్య సేవల కోసం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఎల్ఓసి మంజూరి చేయడం జరిగింది. మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన కోర్స శృతి అను పాపకు కంటి సమస్యతో నిమ్స్ లో వైద్యం చేయించుకోగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతున్న వారు సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు నారం రాజశేఖర్‌ను సంప్రదించగా ఈ విషయంపై మెచ్చాకు వివరించడంతో తక్షణమే స్పందించిన మెచ్చా ఎల్ఓసి మంజూరి చేయించడం జరిగింది.

## మద్దికొండలో వాలీబాల్ టోర్నమెంట్



**అశ్వారావుపేట రూరల్, జనవరి 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మద్దికొండ గ్రామంలో శుక్రవారం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. నారం సత్యనారాయణ నారం వెంకటేష్‌ల జ్ఞాపకార్థం నిర్వహించినటువంటి ఈ వాలీబాల్ టోర్నమెంట్‌ను నియోజకవర్గ టిపిసిసి మెంబర్ వగ్గెల పూజ పాల్గొని క్రీడాకారులను సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా టోర్నమెంట్ నిర్వహిస్తున్న కమిటీకి రూ.10,116లను అందజేశారు.

## ఆరోగ్య ఉపకేంద్రాలను సందర్శించిన ఎంపీడీవో

కామేపల్లి,: మండల పరిధిలోని ముచ్చర్ల, బర్లగూడెం ఆరోగ్య ఉపకేంద్రాలను ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీవో జీవీఎస్, డాక్టర్లు నెల్లూరి చందన, డాక్టర్ జి.శిరీషలు శుక్రవారం సందర్శించారు.కేంద్రాల నిర్వహణ, సిబ్బంది పనితీరు, రోగులు, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను, సదుపాయాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు.కంటి వెలుగు విజయవంతానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు బి.రవికుమార్, విజయ, హెచ్ఈవో బి.దూప్‌సింగ్, ఎఎన్ఎం అరుణ పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 13*

కంటిచూపు సమస్యలతో బాదపడుతున్న వ్యక్తులు కంటి వెలుగు వైద్యశిబిరానికి హాజరై వైద్యసేవలు పొందాలని కొత్తతండా సర్పంచ్ తేజావత్ మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి బానోతు వెంకటసింగ్ అన్నారు. సింగరేణి మండలం కొత్తతండా పంచాయతీలో శుక్రవారం కంటి వెలుగు పంచాయతీ సమస్యలపై గ్రామసబ నిర్వహించారు. తెలంగాణ ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాలకు సంబందించి కరపత్రాలను కార్యదర్శి సబ్యులకు అందజేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కొత్తతండా పంచాయతీలో ఈనెల 18న 1500 జనాబాకు



పైగల పంచాయతీలలో కంటి వెలుగు వైద్యశిబిరం ఏర్పాటుచేసినట్లు చెప్పారు. అయితే 1500 లోపు జనాభా గల కొత్తతండా పంచాయతీలో జూన్ 6 నుండి వారం రోజుల పాటు కంటి వెలుగు వైద్యశిబిరం నిర్వహిస్తారన్నారు. దృష్టి లోపం ఉన్న వ్యక్తులకు వైద య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు,కళ్లద్దాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా నూతన పంచాయతీ కావటంతో ప్రభుత్వం పంచాయతీ కార్యాలయ భవనానికి సంబందించి స్తలం ఏర్పాటుచేస్తే కొత్త కార్యాలయం నిర్మాణం చేపడతారన్నారు. అదేవిధంగా మినరల్ వాటర్ పా ంటుకు సంబందించి మైన్స్ సహకారంతో ఏర్పాటుచేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తేజావత లాల్‌సింగ్, ఫీల్డ్ అసిసె ంటు జానకి, ఎఎన్ఎం పుష్పావతి, బి పద్మావతి, జ్యోతి, వై పద్మ, పంచాయతీ సిబ్బంది రమేష్, పీక్యా పాల్గొన్నారు.

# దేశ రాజకీయాల్లో సరికొత్త మార్పు రాబోతుంది: మంత్రి హరీష్‌రావు

*వైరా, జనవరి13,ప్రభాతవార్త:*

దేశ రాజకీయాల్లో రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సరికొత్త మార్పు రాబోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, ఆర్థిక శాఖామంత్రి తన్నీరు హరీష్‌రావు అనానరు. వైరాలోని కమ్మవారి కళ్యాణ మండపం నందు శుక్రవారం జరిగిన టిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రతి సంక్షేమ పథకాన్ని, నిధులను గుజరాత్‌కు తీసుకుపోతున్నారుతపనప మిగతా రాష్ట్రాలకు ఇవ్వడం లేదని అన్నారు. యావత్ భారతదేశం మొత్తం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, రైతుబంధు, ఉచిత విద్యుత్‌తో పాటు రైతాంగానికి పెద్ద పీఠ వేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఏర్పడిన తర్వాత తొలి బహిరంగ సభ ఈ నెల18న ఖమ్మంలో జరుగుతుందని, ఈ బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి, పంజాబ్ ముఖ్యమంత్రి, ఢిల్లీ ముఖ్యమంత్రితో పాటు మాజీ మంత్రి అఖిలేష్‌యాదవ్, వామపక్ష పార్టీ అగ్రనాయకులు హాజరవుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గిరిజన తండాలను 2400 గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో పాటు 10% రిజర్వేషన్‌లు ఇవ్వడంతో పాటు పెద్ద ఎత్తున మెడికల్ కాలేజీ సీట్లు పెంచడం





జరిగిందని, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌లతో గిరిజన దళిత కుటుంబాల్లో ఆర్థిక చేయూతనందించడం జరిగిందన్నారు. గురుకుల విద్యకు పెద్ద పీఠ వేసి గురుకుల పాఠశాలలను,డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేశారన్నారు. ఈ నెల18న జరిగే బహిరంగ సభకు వైరా నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని, అందరూ ఐకమత్యంతో ముందుకు పోవాలని, టిఆర్ఎస్‌లో పనిచేసే ప్రతిఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఎంపి నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని, మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన మంచినీటిని అందిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ 18న జరిగే బహిరంగ సభ దేశ భవిష్యత్తును మార్చే సభ అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కలిసికట్టుగా ఉండి ఎలాంటి సమస్యలకు రాకుండా అందరూ కలిసి పెద్ద ఎత్తున వైరా నియోజకవర్గం నుండి జనసమీకరణ చేసేందుకు ప్రతిఒక్కరూ ముందుకు నడవాలని, దేశవ్యాప్తంగా అందరికీ సంక్షేమ పథకాలు, త్రాగునీరు, సాగునీరు అందించేందుకు దేశ భవిష్యత్తును మార్చేందుకు బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎమ్మెల్యేక్రాంతి కుమార్, మాజీ మంత్రి సారయ్య, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, నంబూరి కనకదుర్గ, వేల్పుల పావని, పోట్ల కవిత, వాంకుడోతు జగన్, ఏన్కూరు, జూలురుపాడు జెడ్పిటిసిలు, పలువురు ఎంపిపిలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు పంపిణీ

*వైరా, జనవరి13,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా గాంధీచౌక్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు రంగురంగుల ముగ్గులను వేసి మైమరిపించే ఆకట్టుకునే కలర్స్‌ను ముగ్గులకు దిద్దారు. ఈ ముగ్గులను ప్రత్యేకంగా ఆరుగురు మహిళా బృందం, మున్సిపాల్ కమీషనర్ అనిత పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. మొదట బహుమతిని రూ.3వేలు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూరినత, ద్వితీయబహుమతిని వైరా మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ ఫణితి ఉషా సైదులు, తృతీయ బహుమతిని రూ.2వేలు తిరరుపతి శ్రీనివాస్ అందించగా, నాల్గో బహుమతిని గద్వాల రవీందర్ అందించారు. కన్సొలేషన్ బహుమతిని వెచ్చా జగన్ వెయ్యి రూపాయలు, కొణతాలపల్లి నగేష్ వెయ్యిరూపాయలు, రాయపూడి నారాయణరావు రూ.500లను అందించారు. అదేవిధంగా కోరమాండల్ ఫెర్టిలైజర్స్ వారు, రిలయన్స్ ట్రెండ్స్ వారరు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులను అందించగా, ఈ ప్రత్యేక





బహుమతులను లయన్ నంబూరి మధు, విజయలక్ష్మి దంపతులు అందించారు. ఈ ముగ్గుల పోటీల్లో విజేతలకు మున్సిపాల్ ఇంచార్జి కమీషనర్ అనిత పాల్గొని బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సెక్రటరీ రాయపూడి వెంకటేష్, వుంద్రు శ్యామ్‌బాబు, కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, కౌన్సిలర్ మాదినేని సునీత, నూకల అన్నపూర్ణ, రాయపూడి రజిని, రంగా వాసవి, నంబూరి విజయ, ప్రతిభారెడినడ, కాటేపల్లి సౌజన్య, వజినేపల్లి సునీత, వనమా నిర్మల, మిట్టపల్లి అనురాధ, రాయపూడి ఉష, చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతనిప్పు వెంకటయ్య, మిట్టపల్లి నాగి, పోలూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.




## వైరా సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ నేతలు



*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 13*

వైరాలో శుక్రవారం సాయంత్రం జరగనున్న బిఆర్ఎస్ పార్టీ సన్నాహాక సమావేశానికి సింగరేణి మండలంనుండి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు తరలివెళ్లారు. మండల పార్టీ అద్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత బన్సీలాల్‌ల ఆధ్వర్యంలో కారేపల్లి క్రాస్‌రోడ్ ద్వారా వైరాకు బయల్దేరారు. ఈ సందర్బంగా మండల అద్యక్షులు ఉమాశంకర్ మాట్లాడుతూ ఈనెల 18న ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ ఆవిర్బావ సబకు మండలం నుండి పదివేల మందికి పైగా జనసమీకరణ చేస్తున్నట్లు చెప్పారు. గ్రామ కమిటి అధ్యక్షులు,తెరాస ప్రజాప్రతినిదులు భారీ సంఖ్యలో బహిరంగసభకు తరలివచ్చేలా ముమ్మరంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఆత్మ కమిటి మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, శివరాత్రి అచ్చయ్య, అడ్డగోడ అయిలయ్య, ఎన్ శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, జాలా సాంబ, కురసం సత్యనారాయణ, ముజ్జు, ఎస్‌సి సెల అద్యక్షులు రఘు, రాందాస్, కరణ్‌సింగ్, బానోతు కోట, మండల రైతుబంధు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్, ఎంపిటిసిల సంఘ అద్యక్షులు దారావత్ పాండ్యానాయక్, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి వితరణ

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 13*

కారేపల్లిలో నిర్మాణంలో ఉన్న గంగమ్మతల్లి ఆలయ నిర్మాణం కోసం మండల రైతు బంధు కన్వీనర్ గుగులోతు శ్రీను, మండల ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, తోటకూరి వెంకటయ్య, గుగులోతు మంగ్యా, వైకుంఠపు సరస్వతీ వెంకటేశ్వర్లు సహకారంతో రూ.5116లు నగదును నిర్వహణ కమిటి సబ్యులు ఇమ్మడి తిరుపతిరావుకు శుక్రవారం అందజేసారు. రెండు నెలల్లో గుడి నిర్మాణపు

## మదన్‌లాల్ ఆధ్వర్యంలో భారీగా వైరాకు తరలివెళ్లిన టిఆర్ఎస్ శ్రేణులు

*వైరా, జనవరి13,ప్రభాతవార్త:*

వైరాలో శుక్రవారం కమ్మవారి కళ్యాణ మండపంలో జరిగిన బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ తన అనుచరులతో భారీ ర్యాలీగా నడుచుకుంటూ కళ్యాణ మండపాలకు బయల్దేరి వెళ్లారు. ర్యాలీగా వెళుతున్న మదన్‌లాల్ ర్యాలీని చూసి కళ్యాణ మండపం వదనదకు వస్తున్న రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎంపి నామా నాగేశ్వరరావు, మధిర



వైపు వెళుతున్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చేయి ఊపి కార్యకర్తలను ఉద్దేశపరిచి విజయోత్సవ సింబల్‌ను చేతితో చూపించడంతో ఒక్కసారిగా బిఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లువెత్తింది.

# తల్లాడలో వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

*తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పిఆర్ డిఇఇ ఆర్. రాంబాబు, జడ్పీటిసి దిరిశాల ప్రమీల, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, పీఆర్ ఎఇ ఎం. అశోక్, వైరా మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ విడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, దిరిశాల దాసూరావు, ఎంపిటిసిలు ఆదూరి వెంకటేశ్వర్లు, రుద్రాక్ష బ్రహ్మం, మోహన్, ఏపిఓ కోటయ్య, డిసి షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.





**తల్లాడ పంచాయితీలో...**

తల్లాడ పంచాయితీ కార్యాలయంలో వార్త క్యాలెండర్ ఆవిష్కరణలో తల్లాడ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, తల్లాడ పంచాయితీ ఈఓ ఉమ, ఎంపిటిసి దగ్గుల రఘుపతిరెడ్డి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, గోడుగునూరి శ్రీనివాసరెడ్డి, షేక్ చాంద్, షేక్ ఆసిఫ్, యాలాద్రిలతోపాటు వార్త తల్లాడ రిపోర్టర్ యండి. బహదూర్ తదితరులు పాల్గొన్నారు.

**కుర్నవల్లిలో...**

వార్త దినపత్రిక క్యాలెండర్‌ను కుర్నవల్లి సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, ఎంపిటిసి అన్నెం కళావతి, సొసైటీ డైరెక్టర్ పోతురాజు కోటయ్య, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు అన్నెం కోటారెడ్డి, పంచాయితీ కార్యదర్శి యం. వెంకట్ తదితరులు పాల్గొన్నారు.






## గురిజాల రామారావుకు నివాళులు



*తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అంజనాపురం మాజీ సర్పంచ్ గురిజాల రామారావు చిత్రపటానికి శుక్రవారం పలువురు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామారావు మరణం తీరని లోటని రెడ్డిగూడెం మాజీ సర్పంచ్ పైడిపల్లి రవి, చింతకాని మాజీ సర్పంచ్ మడిపల్లి భాస్కర్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల హనుమంతరావు, దుండేటి సత్యనారాయణరెడ్డి, కాసర్ల సురేందర్‌రెడ్డి, ఎండి. బహదూర్, అనుమోలు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జేసు హృదయ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



*తల్లాడ, జనవరి 13, ప్రభాతవార్త*

మండల పరిధిలోని రెడ్డిగూడెం జేసు హృదయ పాఠశాలలో శుక్రవారం 2006-2007 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి పూర్వ విద్యార్థులందరూ కలిసి తమ చిన్న నాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఆనాటి గురువులు అనసూయ, రామకృష్ణ, శౌరి, ప్రసాద్, పాపారావు, స్వామిదాస్, అంకంరాజ్‌లను శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం వారందరూ కలిసి నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరి గోపాలరావు, ఉదయ్‌రాజ్, ప్రభాకర్, కిషోర్, చంటి, రమ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సెలవుల్లో విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి: ఎస్ఐ

*కల్లూరు, జనవరి 13, ప్రభాతవార్త*



సంక్రాంతి సెలవుల్లో విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కల్లూరు ఎస్సై కొండలరావు సూచించారు. విద్యార్థులు గాలిపటాలు ఎగురవేసే టప్పుడు ప్రమాదాలు పొంచి ఉన్నాయని, జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. చుట్టూ గోడలు లేని డాబాలపై గాలిపటాలు ఎగరేయరాదని, ఖాళీ స్థలాలలో ఎగరేసేటప్పుడు వెనకా ముందు గమనించాలని, ఎగరేసిన గాలిపటాలు తెగినప్పుడు రోడ్లపైకి పరుగెత్తకూడదని, విద్యుత్ స్థంభాలకు చిక్కిన గాలిపటాలకు ఇనుప తీగలను వాడొద్దని, గాలి పటాల కోసం గోడలు దూకడం, చెట్లు ఎక్కడం లాంటివి చేయరాదన్నారు. కాలువలు, చెరువులు, కుంటల వద్దకు, బావుల వద్దకు ఈత సరదా కోసం వెళ్ళవద్దని ఎస్సై సూచించారు. ఆటలాడుకోవాలంటే వాలీబాల్, క్రికెట్ బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో ఖో లాంటి ఆటలు ఆడుకోవాలని సూచించారు. సెలవులు సరదాలో మితిమీరి ప్రవర్తించరాదని విద్యార్థులకు సూచించారు. పిల్లలను తల్లిదండ్రులు ఒక వైపు కనిపెట్టాలని ఎస్సై సూచించారు.

## లంకపల్లిలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



*పెనుబల్లి, జనవరి 13, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లంకపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక జరిగింది. 2000 సంవత్సరంలో ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన వారంతా ఒక చోట కలిసి, తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆత్మీయతను పంచుకున్నారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి గురువులను సన్మానించారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో షేక్ కరీముల్లా, పాఠశాల హెచ్ఎం రమేష్, నరసింహారెడ్డి, నాగేశ్వరరావు, రమణయ్య, రమేష్ పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలి



*కల్లూరు, జనవరి 13, ప్రభాతవార్త*

గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెన్నూరు వైద్యులు ఇస్రం తబస్సుమ్ గర్భిణీ స్త్రీలను కోరారు. మండల పరిధిలోని చెన్నూరు ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం గర్భిణీ స్త్రీలను పరీక్షించిన అనంతరం వారికి అవగాహన కల్పించారు. కాన్పు కన్నా ముందు రెండు టీకాలు, రక్తపరీక్షలు నాలుగు సార్లు, పండ్లు, పాలు, గుడ్లు, పౌష్టికాహారం తీసుకోవాలని పేర్కొన్నారు. రక్తహీనత లేకుండా గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీకర్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీను, పీహెచ్ఎన్. కమలమ్మ, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, ఎఎన్ఎం కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును విజయవంతం చేద్దాం



*కల్లూరు, జనవరి 13, ప్రభాతవార్త*

మండల పరిధిలోని చెన్నూరు, కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రులలో శుక్రవారం కంటి వెలుగుపై ఇంటింటికి అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ నెల 18 నుంచి మూడు నెలల పాటు జరిగే కంటి వెలుగు శిబిరాలను విజయవంతం చేయాలని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా, అంగన్‌వాడి, స్థానిక ఉద్యోగులు, సర్పంచ్‌లు, గ్రామపంచాయితీ కార్యదర్శులు, పంచాయితీ సిబ్బంది, పాలకవర్గం, ప్రముఖులు ఇంటి ప్రచారం నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో రెండవ దఫా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బృందాలవారీగా గ్రామాలలో మూడు నుంచి నాలుగు రోజుల పాటు ఉండి వైద్యపరీక్షలు నిర్వహించి కళ్ళ అద్దాలు అవసరమగు వైద్య సలహాలు, సూచనలు చేస్తారని వైద్యులు నవ్యకాంత్, శ్రీజ, శ్రీజన్య, ఇస్రాత్ తబస్సుమ్, సాకేత్ తదితరులు ఆరోగ్య సిబ్బందికి సూచించారు.

## గార్లలో భక్తిశ్రద్ధలతో సహస్రనామ కుంకుమార్చన

*గార్ల, జనవరి13 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీభూదేవి, శ్రీదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం అమ్మవారలకు మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో లక్ష్మీసహస్రనామ కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస వ్రత మహోత్సవాలలో భాగ ంగా చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారలకు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులు స్వామి, యాదగిరి స్వామి,లు ఉదయం అమ్మవారికి మంత్రోత్స రణాల నడుమ పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.

అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూలమాలలతో ఘనంగా అలంకరించి, అలంకరించిన పూజా మండపంలోకి వేదమంత్రాల మంత్రోత్స రణాలతో వేంచేపుచేసినారు. అత్యధికంగా పాల్గొన్న మహిళా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సామూహిక లక్ష్మీ సహస్రనామ, లక్ష్మీ అష్టోత్తరాలతో భక్తిపరవశంతో కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు స్మరించిన అమ్మవారి నామస్మరణాలతో ఆలయం మారుమ్రోగింది. అనంతరం అమ్మవారికి మంగళహరతులు అందించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈకార్యక్రమంలో మహిళా భక్తులు పుల్లఖండం కవిత, వేమిశెట్టి కవిత, పబ్బిశెట్టి తరంగిణి, పబ్బిశెట్టి సునీత, మణిమాల, పర్చూరి కనకమ్మ, చదాగాయత్రి, కళ్యాణి, లక్ష్మీ, మాణిక్యం, పుల్లఖండం రమేష్‌బాబు, పుల్లఖండం రాంబాబు,పర్చూరి కుటుంబరావు, వేమిశెట్టి శ్రీనివాస్, పబ్బిశెట్టి రంగారావు, జక్కుల పాండురంగారావు, కనకశేఖరం, తదితరులున్నారు.



# తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్ష పదవి రేసులో కరుణాకర్

తిరుమలాయపాలెం,జనవరి 13, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ కమిటీల రద్దు, ఇన్‌చార్జీలను తొలగిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ప్రకటించడంతో నూతన కమిటీలకు ప్రాధాన్యత సంతరించుకుంది. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లా టీడీపీ అధ్యక్ష పదవికి డిమాండ్ పెరిగింది. ఇటీవల చంద్రబాబునాయుడు పర్యటన జయప్రదం కావడంతో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారు. కాగా జిల్లా అధ్యక్ష పదవి రేసులో తిరుమలాయపాలెం మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకుడు కొండబాల కరుణాకర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. జిల్లాలో బలమైన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు ఎవరెన్ని ప్రలోభాలకు గురి చేసిన క్రమశిక్షణతో పార్టీ అభ్యున్నతికి కృషి చేశారు. అనేక మంది పెద్ద పదవులు అనుభవించిన నేతల పార్టీ మారిన ఒంటరి పోరాటం చేస్తూ కష్టకాలంలో కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ జెండాని నిత్యం ప్రజలలో ఉంచారు. కార్యకర్త స్థాయి నుంచి మండల జిల్లా స్థాయి పదవులు నిర్వహించి పలు గ్రామాల్లో పార్టీ విజయానికి



తోడ్పడ్డారు. దీంతో అ ది ష్టా నం కొండబాల కరుణాకర్ వైపు దృష్టి సారించి ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టారని సమాచారం. ఈ విషయంపై వార్త రిపోర్టర్ వారిని సంప్రదించగా అధినాయకత్వం తన వివరాలపై ఆర తీసిన మాట వాస్తవమేనని తనకు ఏ పదవి అప్పగించిన పార్టీ అభివృద్దికి శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# బీరోలు జడ్పీఎస్ఎస్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తిరుమలాయపాలెం,జనవరి 13 ప్రభాతవార్త: మండల పరిధిలోని బీరోలు జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో2005-06 పదవ తరగతి పూర్వ విద్యార్థులు శుక్రవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు.గతంలో తమకు పాఠాలను బోధించిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తమ తోటి స్నేహితులు ఒకే వేదిక వద్దకు చేరుకోవడంతో ఆనందంతో తోటి విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుంటూ తమ స్నేహాన్ని చాటుకున్నారు.



# బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయండి

గార్ల, జనవరి13 ప్రభాతవార్త: ఈనెల18న ఖమ్మం పట్టణంలో నిర్వహించతల పెట్టిన బిఆర్ఎస్ భారి బహిరంగసభను విజయవంతం చేయాలని ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియ నాయక్, శాసనమండలి సభ్యులు తాతామధు సూధన్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వర్తక సంఘభవన్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ మండలస్థాయి విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతియే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాగ్రా మాన అర్హులైన ప్రజలందరికి అందేలా కృషి చేయాలని సూచించారు. మండల పరిధి నుండి



భారి సంఖ్యలో పాల్గొని మహసభను జయప్రదం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిటిసి సంఘం అధ్యక్షులు శీలంశెట్టి రమేష్, మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు భూక్య మోతిలాల్, మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, మండల కోఆప్షన్ సభ్యులు ఖదీర్‌బాబా, రైతుబంధు సమితి అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, నాయకులు బుడిగ మురళి, ఆత్మకమిటి సభ్యులు మందనపు భాస్కర్, పల్లెబోయిన లింగయ్య, పులిచింతల వీరారెడ్డి, ధరావత్ లచ్చు, గోదాల వెంకటరెడ్డి, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు,

# ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభ దేశానికి ఆదర్శం

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త : బీఆర్ఎస్ సభను జయప్రదం చేసి సీఎం కేసీఆర్ సత్తాను దేశానికి చాటి చెప్పాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పార్టీ శ్రేణులకు శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ తొలి బహిరంగ సభ జన సమీకరణలో భాగంగా శుక్రవారం కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.... అనేక పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. కాలం చెల్లిన కాంగ్రెస్ మతతత్వం పార్టీ బీజేపీ ఆంధ్రా పార్టీలకు తెలంగాణాలో స్థానం లేదని చెప్పారు. బీఆర్ఎస్ ఆవిర్భావంతో యావత్ దేశం మొత్తం కేసీఆర్ వైపు చూస్తోందని బీఆర్ఎస్ అంటే ఏమిటో



ఖమ్మం సభతో ఢిల్లీ నాయకులు చూసి నోరేళ్ళ చెట్టాలన్నారు ఈ సభకు 3రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వామపక్ష సీపీఐ జాతీయ కార్యదర్శి డి రాజా, సీపీఎం నాయకులు వస్తున్నందున ఆ పార్టీ కార్యకర్తలను సైతం కలుపుకుని వెళ్ళాలని సూచించారు. పండుగ ఎ, కుంభవృష్టి ఉన్న పాలేరు నుంచి 50వేల మంది కార్యకర్తలతో జనసమీకరణ వాహనాల్లోనే రావాలి తప్ప ప్రత్యేకంగా రావొద్దని పేర్కొన్నారు. కాగా హరీష్‌రావుతో సెల్ఫీలు కోసం పార్టీ శ్రేణులు, అభిమానులు ఎగబడగా స్వయంగా ఆయనే వారి చరవాణిలో సెల్ఫీలు తీసి సంతోషం పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డి, 4మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, వేముల వీరయ్య, బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, జడ్పీటీసీలు ఇంటూరు బేబీ, యండ్లపల్లి వరప్రసాద్, మరికంటి ధనలక్ష్మీ, ఎంపీపీలు బోడ మంగీలాల్, బెల్లం ఉమా, వజ్జా రమ్య, బానోత్ శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు కేశరాజు శ్రీలత, డీసీసీబీ డైరెక్టర్లు చావా వేణు, ఇంటరి శేఖర్, కందాళ యువ సైన్యం తంగేళ్ళ బుచ్చిబాబు, వడిత్యా కోటిజాదవ్, బాలకృష్ణ, జిలానీ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులు చేపట్టాలని వినతి



ముదిగొండ,జనవరి 13, ప్రభాతవార్త : ముదిగొండ మండల కేంద్రంలో వల్లభి వెళ్లే రహదారిలో రోడ్డు విస్తరణ అభివృద్దిలో భాగంగా రోడ్డుకు ఒకవైపు ఉన్న ఇండ్ల నిర్మాణాలు అక్రమ నిర్మాణాలంటూ ఆర్ అండ్ బి అధికారులు ఇచ్చిన నోటీసుకు నిరసనగా ముదిగొండ తహశీల్దార్ శిరీష, ఎంపీడీవో శ్రీనివాసరావు, కార్యదర్శి సంపత్‌కు గ్రామంలో ప్రజలు ఇల్లు ఒకవైపే అదిక మొత్తంలో కోల్పోకుండా రహదారి వెంట సొంత స్థలాల్లో ఉన్న ఇల్లు రోడ్డు విస్తరణలో ఒక వైపు ఎక్కువగా కోల్పోతున్నారంటూ బాధితులు వాపోతున్నారు.

## డ్రోన్లతో మందు పిచికారి సులభం, లాభదాయకం



ముదిగొండ, జనవరి 13, ప్రభాతవార్త : ముదిగొండ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు డ్రోన్లతో మందు పిచికారి పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. వినయ్‌కుమార్‌కు ప్రభుత్వం రాయితీపై మందు పిచికారి చేసే డ్రోన్‌ను ఇవ్వగా నేలకొండపల్లికి చెందిన దేశీ స్టూడెంట్ నాగార్జున ఆగ్రోస్ ప్రొప్రైటర్ గొట్టిపాటి వెంకటరామారావు డ్రోన్లతో మందు పిచికారి పట్ల రైతులకు అవగాహన కల్పించి నేలకొండపల్లి మండలం రామచంద్రాపురం గ్రామంకి చెందిన లింగాల ప్రభాకర్‌రెడ్డి అనే రైతుకి 13ఎకరాల వరి పొలంలో డ్రోన్‌తో మందు పిచికారి చేయించారు. చేసిన అనంతరం రైతు లింగాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.... 13ఎకరాలకు మందు పిచికారి చేయాలంటే మనుషులు దొరకక సకాలంలో మందులు పిచికారి చేయలేకపోతున్నామని సకాలంలో మందులు పిచికారి చేయపోవడం వలన పంట నష్టం జరుగుతుందని వారు తెలిపారు. డ్రోన్‌తో మందును పిచికారి చేయడం వలన సకాలంలో పంటపై మందు పిచికారి చేయవచ్చు. అదే విధంగా స్ప్రెయింగ్ ఖర్చును కూడా తగ్గించుకోవచ్చని వారు తెలిపారు. డ్రోన్లతో మందు పిచికారి చేయడం సకాలంలో మందు పంటకి అందటం వలన అదిక దిగుబడి సాధించవచ్చని నాగార్జున ఆగ్రోస్ ప్రొప్రైటర్ గొట్టిపాటి రామారావు రైతులకు సూచించారు.

## సేవలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

గార్ల, జనవరి13 ప్రభాతవార్త: బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంతులాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాళోత్ సురేష్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం అధికారికంగా నిర్వహించడమే కాకుండా సెలవుదినంగా ప్రకటించాలని కోరుతు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి15న సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. బంజారాల లిపిలేని భాషకు ఒకరీతిని సమకూర్చి గిరిజనుల దశదిశను చూపి, హైందవధర్మం గొప్పతనాన్ని విశిష్టతను చాటిచెప్పిన గొప్పవారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు భీముడునాయక్, అర్జున్‌నాయక్, తరుణ్‌నాయక్, అనిల్‌నాయక్, శివనాయక్, మంగీలాల్‌నాయక్ పాల్గొన్నారు.

# ప్రతీ ఏడాది కేసీఆర్ కప్ క్రీడలు

- క్రీడాపోటీలకు 170 జట్లు హాజరు
- ప్రతిజట్టుకు వాలీబాల్ కిట్
- ఈ నెల 21న క్రీడల్లో గెలుపొందినవారికి బహుమతులు ప్రధానం
- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు







*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి13:*

ప్రతిఏడాది కేసీఆర్‌కప్ క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలోని జడ్పీ కో-ఎడ్యుకేషన్ హైస్కూల్ నందు రేగావిష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో బీఆర్‌ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేసీఆర్ కప్-2023 వాలీబాల్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించి మాట్లాడారు. వాలీబాల్ క్రీడాకారులు ఎంతో నైపుణ్యతతో ఫైనల్స్‌కు రావడం ఆనందంగా ఉందన్నారు. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 170 జట్లు మణుగూరుకు చేరుకొని క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించాయన్నారు. పాల్గొన్న ప్రతి జట్టుకు వాలీబాల్ కిట్ అందించడం జరుగుతుందన్నారు. మణుగూరులో ఏర్పాటుచేసినట్లు వాలీబాల్ పోటీలు అన్నిమండలాల్లో ఏర్పాటుచేసి వచ్చే ఏడాది అక్కడికక్కడే ఫైనల్‌కు వచ్చిన రెండు జట్లను నియోజకవర్గంలో జరిగే కేసీఆర్‌కప్ లీగ్ మ్యాచ్‌లు ఆడించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్క క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 21వ తేదీన వివిధ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేయనున్నామన్నారు. ఈ వారం రోజుల పాటు ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు, వారి వెంట వచ్చినవారికి ఉచితంగా భోజన సౌకర్యం కల్పించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నిసౌకర్యాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రామయ్య విలాసోత్సవం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:*



భారతదేశంలోనే దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీవైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలలో భాగంగా విలాసోత్సవాలు శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలోని సెయింట్‌పైన్స్ స్కూల్ ప్రక్కన శ్రీ గోకులరామంలో మండపంలో ఘనంగా నిర్వహించారు. శ్రీస్వామి వారు ఆలయం నుండి స్వామి వారి ఉత్సవమూర్తులను మేళతాళాలతోను, కోలాట నృత్యాలతో, బాణాసంచా వేళుళ్ళతో అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ఊరేగింపుగా బయలుదేరి భద్రాచలం పురవీధుల మీదుగా భక్తులకు దర్శనమిస్తూ ప్రత్యేక పల్లకీలో పురుషోత్తపట్నంలో ఏర్పాటు చేసిన మండపంనకు చేరుకున్నారు. పూజాకార్యక్రమాల అనంతరం తీర్థప్రసాదాలు భక్తులు అందజేశారు. మొదలు నుండి చివరి వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తుల కోలాహాల నడుమ జరిగింది. స్వామి వారిని భక్తులతో పాటు గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గాదె మాధవరెడ్డి, పరిమి సోమశేఖర్, గాలి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## సంపూర్ణ అందత్వ నివారణ కోసం కంటివెలుగు

- ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని
- ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి13:*

ఈ నెల 18 నుంచి జరిగే కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ అంధత్వ నివారణ కోసం రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో కంటివెలుగు ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, వైద్యరంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఆరోగ్య తెలంగాణ సీఎం కేసీఆర్ లక్ష్యమని, జీవిస్తూ రక్తదానం, మరణిస్తూ నేత్రదానం అనే నినాదంతో సీఎం కేసీఆర్ ముందుకెళుతున్నారని, ఆయన అడుగుజాడల్లో మనమంతా భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివకుమార్, నేత్రవైద్యాధికారి సంజీవరావు, టీఆర్‌ఎస్‌పార్టీ మండలాధ్యక్షులు ముత్యం బాబు, పట్టణ అధ్యక్షులు అడపా అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలను ప్రకృతిని ప్రేమించడమే సంక్రాంతి

- తెలుగింటి లోగిళ్ళ పండుగను సంబురంగా జరుపుకుందాం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




*కొత్తగూడెంటౌన్, ప్రభాతవార్త :*

పల్లెలను, ప్రకృతిని ప్రేమించడమే సంక్రాంతి పండుగ అని, పంటలు ఇంటికొచ్చే వేల రైతన్నకు కొండత సంతోషాన్ని ఇచ్చే తెలుగింటి లోగిళ్ళ పండుగ సంక్రాంతిని పల్లె వారసులమైన మనమందరం కలిసి మెలిసి సంబురంగా జరుపుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. సీపీఐ అనుబంధ మహిళా, యువజన, విద్యార్థి సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పాతకొత్తగూడెం, రామటాకీస్ ఏరియా, బర్మాక్యాంపు, కూలీలైన్, సీఆర్‌పీ క్యాంపు ఏరియాల్లో మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు, యువతులు ఉల్లాసంగా ముగ్గుల పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనపర్చారు. రంగురంగుల ముగ్గులతో బస్తీ వీధులు హరివిల్లును తలపించాయి. ఈ సందర్భంగా ఏర్పాటైన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమాల్లో కూనంనేని మాట్లాడారు. నేటి ఆధునిక జీవన విధానంలో తెరమరుగవుతున్న సంస్కృతి, సంప్రదాయాలను పండుగల రూపంలో బ్రతికించుకుంటూ భావితరాలకు అందిస్తున్నామన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా మాట్లాడుతూ .. మహిళలు సమాజ పోకడలపై అవగాహన పెంచుకుని అందుకు అనుగుణంగా నడుచుకోవాలని, మహిళా రక్షణ చట్టాల అమలు, ప్రభుత్వ హామీల సాధన కోసం ఉద్యమాలవైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలను చైతన్య వంతులుగా తీర్చిదిద్దే బాధ్యతను సీపీఐ ప్రజాసంఘాలు స్వీకరించాలని తెలిపారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, కే.చంద్రకళ, మున్నా లక్ష్మీ కుమారి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి సలిగంటి శ్రీనివాస్, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వ రరావు, కంచర్ల జమలయ్య, నేరెళ్ళ శ్రీనివాస్, జక్కుల గట్టయ్య, నేరెళ్ళ సమాఖ్య కిలారు ప్రసాద్, రవికిరణ్, కే.రత్న కుమారి, ఎల్.సుగుణ, ధనలక్ష్మి, షాహీన్, భాగ్యలక్ష్మి, భానువెంకట్, పాటి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారుల ఖాళీల భర్తీకై అర్హుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

- ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

*భద్రాచలం ప్రభాతవార్త:*



వైద్య, ఆరోగ్య విభాగం జాతీయ ఆరోగ్య మిషన్ నందు ఏడు మాతా శిశు ఆరోగ్య, ఎపిడమిక్ బృందాలలో 7 వైద్యాధికారి ఖాళీలను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి, దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు జూలై 31, 2022 నాటికి 44 సంవత్సరాలలోపు వయస్సు కలవారు దరఖాస్తు చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. ఏజెన్సీ ఏరియాలోని గిరిజన అభ్యర్థులకు, గతంలో గిరిజన ప్రాంతంలో పనిచేసిన అనుభవం గలవారికి నియామకంలో మొదటి ప్రాధ్యానత ఇవ్వబడును అని, నియామకము ఒక సంవత్సరం కాంట్రాక్ట్ పద్ధతిపై తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. వైద్యాధికారి పోస్టులు 7 కలవని, ఎంబిబిఎస్ పట్టబద్రులై, తెలంగాణ మెడికల్ కౌన్సిల్లో నమోదు చేసుకుని ఉండాలని, వయస్సు 18 సంవత్సరాలు నుండి 44 సంవ్సతరాలు కలవారు అర్హులని ఆయన తెలిపారు. కావున అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాతో జిరాక్స్ సర్టిఫికెట్స్ జతపరిచిన దరఖాస్తులను ఈనెల 16వ తేదీ నుండి 21వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు పని దినముల వేళలలో ఐటీడీఏ భద్రాచలం ప్రాంగణంలో గల అదనపు జిల్లా వైద్యాధికారి వారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.